# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 15, జనవరి 2026 | 16 పేజీలు


# నేడు సంబరాల.. సంక్రాంతి

## తెలుగు లోగిళ్ళలో సంక్రాంతి శోభ

ఇంటి ముంగిళ్లలో డూడూ బసవన్నల కోలహలం

వాకిటో రంగవళ్ళులో గొబ్బెమ్మలు



జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త

తెలుగు లోగిళ్ళలో సంక్రాంతి శోభ ఉట్టి పడుతుంది. ప్రతి ఇళ్లల్లో ఇంటిముందు రంగురంగుల ముగ్గులతో వాకిలిని అలంకరించి ఇంటికి కొత్తకళను తీసుకొచ్చారుప్రతి ఏటా జనవరి రెండో వారంలో వచ్చే సంక్రాంతి పండుగను గురువారం ఉమ్మడి జిల్లా ప్రజలు ఘనంగా జరుపుకోనున్నారు. ముచ్చటగా మూడురోజులు జరుపుకునే పెద్ద పండుగా అని కూడా పేర్కొంటారు నగరంలోని ప్రజలు బుధవారం తెల్లవారుజామునే పాత సామాన్లు వేసి భోగి మంటలతో చలిని నుంచి కాపాడుకునే ప్రయత్నం చేశారు. బంధువులు రాకతో పండుగ మరింత రెట్టింపైంది. ముగ్గులు పిండివంటలు కొత్త బట్టలు, పతాంగుల, గంగిరెద్దులు, గొబ్బెమ్మలు సంక్రాంతి రామయ్య కూనిరాగాలతో కళకళలాడుతుంది.

2 లో..



2 లో..

# జలం.. గరళం

**అపరిశుభ్రంగా తాగునీటి ట్యాంకులు, మంచినీటి బావులు**

**నిర్వహణకు నోచుకోని వైనం**

**దుర్వాసన వస్తున్న ట్యాంకులు, బావులు**

**కలుషిత నీటి సరఫరా శుభ్రం చేయని మంచినీటి బావులు**

**అనారోగ్యం బారిన పడుతున్న ప్రజలు**

కోనారావుపేటరూరల్, ప్రభాతవార్త:

ప్రభుత్వాలు, పాలకులు మారిన ప్రజలకు రక్షిత నీరు అందించడంలో విఫలమవుతున్నారు. తాగునీటి ట్యాంకులు, మంచినీటి బావులు శుభ్రంగా లేకపోవడంతో కలుషిత నీరే ఇళ్లకు చేరు తోంది. ఆ నీరు తాగి అనారోగ్యం బారిన పడుతున్నా మని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆర్ డబ్ల్యూఎస్, భగీరథ అధికారులు, సిబ్బంది ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన నీటి ట్యాంకులు శుభ్రం చేయడం లేదు. దీంతో ట్యాంకులు, మంచినీటి బావులు పాచీ, మట్టి పేరుకుపోయి దుర్గంధం వెద జల్లుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ట్యాంకులు, మంచినీటి బావులు శుభ్రం చేయాలని ప్రజలు కోరుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారు కోనరావుపేట మండలం లో 28 గ్రామపంచాయతీలు ఉండగా, ప్రతి గ్రామపంచాయతీలో ఒకటి రెండు వాటర్ ట్యాంకులతో పాటు మంచినీటి బావులు ఉన్నాయి. గ్రామాల్లో తాగునీటి సరఫరా బాధ్యత పంచాయతీ లకే ఉన్నప్పటికీ



2 లో..

# రూ.500 పెన్షన్‌తో బతకలేం!

**సింగరేణి పదవీ విరమణ కార్మికుల ఆవేదన**

**- రూ.10,000కు పెంచాలన్న డిమాండ్**

**పెరిగిన ధరలు, వైద్య ఖర్చులు.. వృద్ధాప్యంలో జీవితం భారమే**

**ఇతర పీఎస్‌యూలతో పోలిస్తే సింగరేణి పెన్షన్ అత్యల్పం**

**ఏకతాటిపై కార్మిక సంఘాలు - ఉద్యమానికి సిద్ధమవుతున్న సంకేతాలు**

**ప్రభుత్వ నిర్ణయంపై ఉత్కంఠ - గౌరవప్రదమైన వృద్ధాప్యానికి ఆశలు**

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి సంస్థలో దశాబ్దాల పాటు ప్రాణాలను పణంగా పెట్టి పనిచేసిన పదవీ విరమణ కార్మికులు నేడు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నారు. నెలకు కేవలం రూ.500 పెన్షన్‌తో జీవించలేమని, గౌరవప్రదమైన వృద్ధాప్యం కోసం ఆ మొత్తాన్ని కనీసం రూ.10,000కు పెంచాలని కార్మిక సంఘాలు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. పెరిగిన ధరలు, వైద్య ఖర్చుల మధ్య ఈ పెన్షన్ అవమానకరంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బొగ్గు గనుల్లో పని అంటేనే ప్రమాదాలతో స్నేహం చేసినట్టేనని, అలాంటి పరిస్థితుల్లో

## నేడు సంబరాల సంక్రాంతి

(మొదటి పేజీ తరువాయి..)

ఇక పిల్లలకు సెలవులు రావడంతో వారి ఆనందానికిహద్దేలేదు. ఆధునిక క్యాలెండర్ ప్రకారం ఏడాదిలో మొట్టమొదటి పండుగ సంక్రాంతి. ప్రతి ఏటా జనవరి15 న వచ్చే ఈ పండుగను దేశమంతటా వేడుకగా సంబరంగా సార్వజనీనంగా జరుపుకోవడం దాదాపు 3వేల ఏళ్ళ నుంచి వస్తుంది. సూర్యుడు మకరరాశిలో ప్రవేశించిన తన ఉత్తర దిశ ప్రయాణాన్ని కొనసాగించడం ఈ సంక్రాంతితోనే ప్రారంభం అవుతుంది. ఈ రోజు నుంచి స్వర్గ ద్వారాలు తెరిచి ఉంటాయని పురాణాలలో పేర్కొన్నారు. సూర్యుడు ధనస్సు రాశి నుండి మకరరాశిలోకి ప్రవేశించే శుభసందర్భమే ఈ మకర సంక్రాంతి అంటారు. తమిళనాడులో ఈ పండుగను పొంగల్ అని పిలుస్తారు. పెద్దలను స్మరిస్తూ దానాధర్మాలు చేయడం, ఆరోగ్యసిద్ధికి సూర్యుడిని ఆరాధించడం సంక్రాంతి రోజు క్రమం తప్పకుండా చేసేనులు, నూతన వస్త్రాలు ధరించి పూజలు చేయడం పండుగ ఆరాధనలో పాల్గొనడం ప్రజలు విశేషంగా భావిస్తారు. కొత్త పంటలు చేతికొచ్చి రైతులు సంతోషంగా ఈ పండుగను చేసుకుంటారు. కాబట్టి సంక్రాంతి పూర్తి పల్లె పండుగని చెప్తారు. రథల ముగ్గును ఇంట్లోకి చూపిస్తూ మగువలు వేసే ముగ్గు సంక్రాంతికే హైలెట్గా నిలుస్తుంది. గొబ్బెమ్మల మధ్య బంతిపూలు, చిక్కుడు, వంకాయలు, టమాట, దోసకాయ తదితర కూరగాయలు పెట్టి అగరొత్తులతో పూజిస్తారు. గంగిరెద్దుల ఆటలు, హరిదాసు కీర్తనలు, జంగం దేవరల శుభాశీస్సులు పండుగకు నిండుదనాన్ని తీసుకొస్తా యి. సంక్రాంతి రోజు పాలు పొంగించి దానితో మిఠాయి తయారు చేస్తారు. దాదాపు అందరి ఇంట లో అరిసెలు, సకినాలు, జంతికలు, సేమ్యా పాయసం మొదలైన వంటకాలు చేసి ఈ పండుగను ఆస్వాదిస్తారు. ఇది హిందువులకు అత్యంత పుణ్యప్రదమైన ఉత్తరాయణ పుణ్యకాలం వాతావరణ పరంగా చూస్తే చలికాలం నుంచి వేసవికాలానికి కాలం మార్పు చెందడం ఈ సంక్రాంతి నుంచి మొదలవుతుంది. ఉదయకాలం పెరుగుతూ రాత్రికాలం క్రమంగా తగ్గే కాలం ఇది. సంక్రాంతి ఆచార సంప్రదాయాలు శాస్త్రీయ విజ్ఞానం, పర్యావరణం వినోదం వేడుకలు సర్వప్రాణ హితం. వగైరాలన్ని కలగలిసిన అపూర్వ అద్భుత పర్వదినం. కుటుంబాలు, స్నేహితులు సమా జంలో వర్గాల మధ్య ఆప్యాయతలు అను బంధాలు పెంచడానికి ఈ పండుగ ఎంతగానో దోహదం చేస్తుంది. నగరంలో సంక్రాంతి సంబరాలు అంబరాన్నింటే విధంగా వీధులలో ముగ్గులు వేసి గొబ్బెమ్మలు, రేగిపండ్లు, నవ ధాన్యాలు, పూలు, పసుపు, కుంకుమను అలం కరిస్తారు. ఆనందోత్స వాలతో సంబరాల సంక్రాం తి జరుపుకుంటారు. జీవన రేఖలను తీర్చిదిద్ది అందమైన రంగులను అద్దే సంక్రాంతి పండుగ మానవాళి మొత్తానికి శుభకరంగా సంక్రమణలను పంచాలని ఆశిద్దాం. సంక్రాంతి మరుసటి రోజు కనుమ పండుగను నిర్వహిస్తారు.

### రేపు కనుమ పండుగ

సంక్రాంతి మూడు రోజులు పండగలో చివరి రోజు కనుమ, ఇది పూర్తిగా రైతుల పంటగ, ఎ ద్దులను శుభ్రంగా కడిగి, కొమ్ములను రకరకాల రంగులతో అలంకరించి నాగలి కట్టి పొలంకు తీసుకు కతారు. పశువుల మెడలో కొత్త గంటలు కడతారు. పశువులంటే మన సంపదలో భాగం. గోవులను కడిగి శుభ్రం చేయడమే కాదు వాటిని పూజించటం, పులగం తినిపించటం వంటివి చేస్తారు. నాగ లి కొద్రులకు కూడా పూజలు చేస్తారు. కొన్ని ప్రాంతాల్లో పొలాల్లో బలి చల్లే ఆచారం కూడా ఉంది. వంటులు బాగా వండాలనే ఆలోచనలో ఈ పనిచేస్తారు. దీన్నే పొలిచల్లడమంటారు. దానధర్మాలకు. పల్లె పెట్టింది పేరు. ఇంటి ముందుకు వచ్చిన వారికి లేదనకుండా ఎంతో కొంత దానం చేసి పంపే అనవాయితీ సల్లెల్లో ఇప్పటికీ ఉంది. ఈ సందర్భంగా ఎడ్లపోటీలు, కోడిపందాలు, పొట్టేళ్ళ పోటీలు జరుపుతారు

## జలం.. గరళం

(మొదటి పేజీ తరువాయి..)

ట్యాంకుల నిర్వహణ మాత్రం మిషన్ భగీరథ అధికారులు చూసుకోవాల్సి ఉంటుంది. పంచా యతీ కార్యదర్శి గ్రామంలోని రక్షిత మంచినీటి ట్యాంకు లను మూడు నెలలకోసారి శుభ్రం చేయించాలి. పంచా యతీలకు నిధులు లేకపోవడంతో కార్యదర్శులు సైతం ట్యాంకుల నిర్వహణపై చేతులెత్తేశారు. అదేవిధంగా గ్రామాల్లో మంచినీటి బావుల నుండి ఇంటి అవసరాల కోసం నీటిని సరఫరా చేసే మంచినీటి బావుల్లో చెత్తాచెదారం నాచు చేరడంతో అపరిశుభ్రంగా మారిపోయాయి. వీటిని శుద్ధి చేయాల్సి న అధికారులు కార్యదర్శులు పట్టించుకోకపోవడంతో గ్రామాల్లో ప్రజలు అనారోగ్య పాలవుతున్నారు. కేవలం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రైవేట్ వాటర్ ప్లాంట్ల నుండి నీళ్ల వస్తాయని, వాటర్ ట్యాంకులు, మంచినీటి బావుల శుభ్రతపై స్థానిక కార్యదర్శులు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, ఆరోగ్యశాఖ ఏఎన్ఎంలు శ్రద్ధ పెట్టడం మానేశారు. గ్రామాల్లో రక్షిత మంచినీటి ట్యాంకులను, బావులను మూడు నెలలకోసారి శుభ్రం చేయించేలా చర్యలు తీసుకుంటున్నామని మాటలు చెప్పే అధికారులు క్షేత్రస్థాయిలో ఆ విధంగా చర్యలు చేపట్టకపోవడంతో ప్రజల్లో ఆగ్రహం వ్యక్తం అవుతుంది. అందులో భాగంగా మండలంలోని కనగర్తి గ్రామంలో మూలవాగులోని మంచినీటి బావి పూర్తిగా నాసు, చెత్త చెదారం కలుషిత నీటితో నిండిపోయిందని, దానిని శుభ్రం చేసేందుకు అలాంటి అధికారులు చర్యలు చేపట్టలేని ఆనవాళ్లు స్పష్టంగా కనిపిస్తున్నాయి. పలుమార్లు మండల అధికారులకు విన్నవించుకున్న స్పందించలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే కొన్ని గ్రామాల్లోనే పూర్తిస్థాయిలో మిషన్ భగీరథ నీటి సరఫరా అవుతుందని, కొన్ని గ్రామాల్లో మిషన్ భగీరథ నీరు అంతంత మాత్రాన సరఫరా అవుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా గ్రామాల్లో ఉన్న వాటర్ ట్యాంకులు, మంచినీటి బావులను ఎప్పటికప్పుడు శుభ్రం చేసి మంచినీటిని సరఫరా చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## రూ.500 పెన్షన్‌తో బతకలేం!

(మొదటి పేజీ తరువాయి..)

పని చేసి సంస్థకు లాభాలు తెచ్చిపెట్టిన కార్మికులకు పదవీ విరమణ తర్వాత కూడా భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని సంఘాల నేతలు స్పష్టం చేస్తున్నారు. అనేక మంది మాజీ కార్మికులు ఊపిరితిత్తుల వ్యాధులు, గుండె సమస్యలు, ఎముకల నొప్పులతో బాధపడుతున్నారని, మందుల ఖర్చులకే నెలకు వేల రూపాయలు అవసరమవుతున్నాయని చెబుతున్నారు.ధరల పెరుగుదలతో మరింత భారంగాకూరగాయలు, బియ్యం, గ్యాస్, విద్యుత్, మందుల ధరలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో రూ.500 పెన్షన్ పూర్తిగా అప్రాసంగికంగా మారిందని కార్మిక సంఘాలు విమర్శిస్తున్నాయి. ఇతర ప్రభుత్వ రంగ సంస్థల్లో పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు వేల రూపాయల పెన్షన్ అందుతుంటే, సింగరేణి కార్మికులకు మాత్రం ఈ స్థాయి పెన్షన్ ఇవ్వడం తీరని అన్యాయమని అంటున్నారు. కనీస జీవన వ్యయం దృష్టిలో ఉంచుకుని పెన్షన్ పెంపు తప్పనిసరి అని స్పష్టం చేస్తున్నారు.

### ఉద్యమానికి సిద్ధం

ఈ డిమాండ్‌పై వివిధ కార్మిక సంఘాలు ఏకతాటిపైకి వస్తున్నాయి. ఇప్పటికే



ప్రభుత్వానికి, సింగరేణి యాజమాన్యానికి వినతిపత్రాలు సమర్పించామని, త్వరలో స్పందన రాకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాయి. పదవీ విరమణ కార్మికులతో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా ఉద్యమంలో భాగస్వాములవుతామని ప్రకటించడం గమనార్హం.ప్రజాప్రతినిధుల మద్దతుపెన్షన్ పెంపు డిమాండ్‌కు ప్రజాప్రతినిధులు మద్దతు తెలుపుతున్నారు. సింగరేణి కార్మికులు రాష్ట్ర అభివృద్ధికి చేసిన సేవలను ప్రభుత్వం గుర్తించాల్సిందేనని, వారి వృద్ధాప్యంలో ఆర్థిక భద్రత కల్పించడం సామాజిక బాధ్యత అని వారు వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఈ అంశంపై సమీక్ష నిర్వహించి, తక్షణమే నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నారు.

### ప్రభుత్వం వైఖరి ఏంటి?

సింగరేణి యాజమాన్యం ఈ విషయాన్ని ఇప్పటికే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినట్టు తెలుస్తోంది. అయితే పెన్షన్ పెంపుతో వచ్చే ఆర్థిక భారం, నిధుల లభ్యత వంటి అంశాలపై ప్రభుత్వం అధ్యయనం చేస్తున్నట్టు అధికారులు చెబుతున్నారు. అయినప్పటికీ, కార్మిక సంఘాలు మాత్రం నిర్ణయం ఆలస్యం చేస్తే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని స్పష్టం చేస్తున్నాయి.

### గౌరవప్రదమైన వృద్ధాప్యానికి పోరాటం

జీవితాంతం బొగ్గు గనుల్లో చెమటోడ్చిన కార్మికులకు రూ.500 పెన్షన్ సరిపోతుందా? అన్న ప్రశ్న ఇప్పుడు సింగరేణి ప్రాంతాల్లో మార్మోగుతోంది. రూ.10,000 పెన్షన్ డిమాండ్ కేవలం ఆర్థిక అంశం మాత్రమే కాకుండా, కార్మికుల గౌరవానికి సంబంధించిన పోరాటంగా మారింది. ప్రభుత్వం ఈ డిమాండ్‌పై ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనన్న ఉత్కంఠతో వేలాది పదవీ విరమణ కార్మికులు ఎదురు చూస్తున్నారు.




# సోషల్ మీడియా ముసుగులో హనీ ట్రాప్

## దంపతుల అరెస్ట్

### వంద మందికి పైగా బాధితులు

### నగ్న వీడియోలతో బ్లాక్ మెయిల్ చేస్తున్న భార్యాభర్తల బాగోతం బట్టబయలు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త

సోషల్ మీడియా వేదికగా అమాయకులను, వ్యాపారవేత్తలను ఆకర్షించి, వారితో ఏకాంతంగా గడిపిన దృశ్యాలను రికార్డు చేసి లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్న కిలాడీ దంపతులను కరీంనగర్ రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి.మంచిర్యాల జిల్లాకు చెందిన దంపతులు గత కొంతకాలంగా కరీంనగర్ రూరల్ మండలం ఆరేపల్లి 'శ్రీ సాయి నివాస' అపార్ట్మెంట్లో నివాసం ఉంటున్నారు. భార్య తన ఇన్స్టాగ్రామ్ ఖాతాలో ఆకర్షణీయమైన ఫోటోలు పెడుతూ యువకులను, వ్యాపారస్తులను ప్రలోభపెట్టేది. ఆమెను సంప్రదించిన వారితో డబ్బులు మాట్లాడుకుని తన నివాసానికి పిలిపించుకునేది. వారు ఏకాంతంగా ఉన్న సమయంలో, భర్త రహస్యంగా మొబైల్ ఫోన్లలో నగ్న వీడియోలను చిత్రీకరించేవాడు.ఈ వీడియోలను చూపిస్తూ బాధితులను భయపెట్టి సదరు దంపతులు భారీగా డబ్బులు వసూలు చేసేవారు. ఈ అక్రమ సంపాదనతో వారు అపార్ట్మెంట్ ఈఎంఐలు కట్టడమే కాకుండా, టాటా కారును కొనుగోలు చేశారు. తమ ఇంట్లో ఖరీదైన సోఫా సెట్లు, ఏసీలు ఏర్పాటు చేసుకుని విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్నారు. ఇప్పటివరకు సుమారు 100 మందిని వీరు ట్రాప్ చేసినట్లు సమాచారం.కరీంనగర్ కు చెందిన ఒక వ్యక్తి గత ఏడాది కాలంగా వీరి వద్దకు వెళ్తున్నాడు. అతని వద్ద నుండి ఇప్పటికే సుమారు 14 లక్షల రూపాయలను వసూలు చేసిన దంపతులు, అదనంగా మరో 5 లక్షల రూపాయలు ఇవ్వాలని, లేదంటే వీడియోలు వైరల్ చేసి చంపేస్తామని బెదిరించారు. ప్రాణభయంతో సదరు బాధితుడు మంగళవారం కరీంనగర్ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అసలు విషయం బయటపడింది.ఏసీపీ విజయ్ కుమార్ ఆదేశాల మేరకు సిఐ నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో రెండు బృందాలు గాలింపు చేపట్టాయి.బుధవారం ఉదయం 8 గంటల సమయంలో టేస్టీ దాబా వద్ద నిందితులను అదుపులోకి తీసుకున్నారు.వారి నుండి నేరానికి ఉపయోగించిన కారు

నగ్న వీడియోలు ఉన్న మొబైల్ ఫోన్లుబాధితుడి నుండి తీసుకున్న చెక్ లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచి 14 రోజుల రిమాండ్ కు తరలించామని పోలీసులు తెలిపారు. 24 గంటల్లోనే కేసును ఛేదించిన సిబ్బందిని ఏసీపీ విజయ్ కుమార్ అభినందించారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**-ఎస్సై ప్రశాంత్ రెడ్డి**

కోనరావుపేట,ప్రభాతవార్త:





క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి అని ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి అన్నారు మంగళవారం మండలకేంద్రంలోకొనరావుపేట వాలీబాల్ ప్రీమియర్ లీగ్ సీజన్ 1 టవర్నమెంట్ ముగింపు కార్యక్రమం లో విజేతలకు బహుమతి ప్రధానం చేశారు ప్రీమియర్ లీగ్ సీజన్ 1విన్నర్ టీమ్ పవర్ హిట్టర్స్ రన్నర్స్ డెడ్లీ డిఫెండర్ 3వ వాలీ స్ట్రైకర్స్ 4వ బిగ్ రెబల్స్ ఆర్గనైజర్ జట్లకు బహుమతి ప్రధానం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో నిర్వహించే క్రీడలు యువతను మంచి మార్గంలో వెళ్లే విధంగా ప్రోత్సహిస్తాయని, క్రీడల వల్ల యువత శారీరకంగా, మానసికంగా, ఉల్లాసంగా ఉండేలా దోహదపడతాయన్నారు. క్రీడాకారుల మధ్య స్నేహభావంపెంపొందించడంతోపాటు క్రమశిక్షణ నేర్పుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడలు ఎంతోఉపయోగపడతాయని, టోర్నమెంట్ ద్వారా మండల యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తూ ఐక్యత, ఆరోగ్యకరమైన వాతావరణం పోటీ భావనను మరింత బలపరచడం ముఖ్య ఉద్దేశమన్నారు. గెలుపు, ఓటములు క్రీడల్లో సహజమని, వాటిని క్రీడాకారులు సమానంగా స్వీకరించాలన్నారు ముఖ్య అతిథిగా ప్రశాంత్ రెడ్డి సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి సర్పంచులు నరేష్ నాయక్ ప్రాన్నుల లక్ష్మారెడ్డి వెంకటేష్ గౌడ్ ఉపసర్పంచ్లు జింక రేవతి . సంపత్ నాయకులు గొట్టే రామచంద్రం శ్రీకాంత్ నాగరాజు మార్కెట్ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ఆర్ఎంపి వైద్యుడికి దేహశుద్ధి

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ఓఆర్ఎంపి వైద్యుడు స్థానిక యువతి అనారోగ్యానికి గురికావడంతో వైద్య చికిత్స కోసం యువతి ఇంటికి వెళ్ళాడు. యువతి ఇంటిలో ఎవరు లేకపోవడాన్ని గమనించి ఆర్ఎంపి వైద్యుడు యువతితో అసభ్యంగా ప్రవర్తించాడు. విషయాన్ని యువతి కుటుంబ సభ్యులకు చెప్పడంతో ఆగ్రహించిన యువతి కుటుంబ సభ్యులు ఆర్ఎంపి వైద్యుని ప్రథమ చికిత్స కేంద్రం వద్దకు వెళ్లి దేహశుద్ధి చేశారు. దీంతో విషయం తెలుసుకున్న పలువురు గ్రామ పెద్దలు ఆర్.ఎం.పి వైద్యునితో యువతీకి క్షమాపణ చెప్పించారు. దీంతో సంఘటన సద్దుమణిగింది. కాగా ఆర్ఎంపి వైద్యుడు గతంలో పలువురు మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన సందర్భాలు చాలా ఉన్నాయి. ఇలాంటి ఆర్.ఎం.పి వైద్యుల తీరుపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారుఇలాంటి సంఘటనలు మండలంలో ఎన్నో జరుగుతున్నాయని సమాచారం. ఆర్ఎంపీలపై చర్యలు తీసుకోవాలని మహిళా సంఘాలు కోరుతున్నాయి.

## గంజాయితో పట్టుబడిన యువకుడు

**-కేసు నమోదు**

గొల్లపల్లి, ప్రభాతవార్త:

గంజాయితో యువకుడు వెళ్తున్నాడు అన్న పక్కా సమాచారంతో మండలంలో నీ చందోలి శివారులో తనిఖీలు నిర్వహించగా యువకుడు గంజాయితో పట్టుబడ్డాడు. ఎస్సై ఎం కృష్ణసాగర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చందోలి గ్రామ శివారులో యువకుడు గంజాయితో వెళుతున్నాడన్న పక్క సమాచారంతో ఎస్సై తన సిబ్బందితో తనిఖీలు నిర్వహించగా అనుమానాస్పదంగా ఉన్న యువకుడిని తనిఖీ చేయగా 89 గ్రాముల గంజాయి లభ్యమైంది . వెలగటూర్ మండలంలోని జగదేవ్ పేట గ్రామానికి చెందిన బచ్చల రామ్ చరణ్ గా గుర్తించారు .చెడు వ్యసనాలకు అలవాటు పడి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలన్న ఆశతో ఎండపల్లి మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన సాయి సిద్దు వర్ధన్ వద్ద నుండి కొని అమ్ముతాడన్నారు. ఇరువురుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# తుదిశ్వాస విడిచిన లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఉపాధ్యక్షులు కళాధర్‌రెడ్డి



రామగిరి, ప్రభాతవార్త:

రామగిరి మండలం సెంటినరీ కాలనీకి చెందిన కదారి కళాధర్ రెడ్డి బుధవారం హైదరాబాదులో చికిత్స పొందుతూ గుండెపోటుతో తుది శ్వాస విడిచారు. వారి అకాల మరణం పట్ల లయన్స్ క్లబ్ సభ్యులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.సెంటినరీ కాలనీ ప్రాంతంలో రామగిరి విద్యా సంస్థలను స్థాపించి ఎంతోమందికి నాణ్య మైన విద్యను అందించి సమాజానికి విశేష సేవలు అందించారు. అలాగే తెలంగాణ ఉద్యమంలో విద్యావంతుల వేదిక చైర్మన్‌గా పనిచేస్తూ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారు. ప్రస్తుతం సింగరేణి సంస్థల్లో కాంట్రాక్టర్‌గా పనిచేస్తున్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఉపాధ్యక్షులుగా అనేక సేవా కార్యక్రమాల్లో ముందుండి నాయకత్వం వహించిన వ్యక్తి మృతి చెందడం అత్యంత బాధాకరమని క్లబ్ సభ్యులు తెలిపారు. కదారి కళాధర్ రెడ్డి సేవాభావం, నిజాయితీ, సమాజంపై ఉన్న అపారమైన ప్రేమతో అందరి మన్ననలను పొందిన వ్యక్తి. విద్య, ఉద్యమం, సేవ ఇలా మూడు రంగాల్లోనూ ఆయన చూపిన అంకితభావం ఆయనను సమాజంలో ఒక ఆదర్శనీయ నాయకుడిగా నిలిపింది. ఆయన సేవలను స్మరిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కదారి కళాధర్ రెడ్డికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. అంత్యక్రియలు వారి స్వస్థలం సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పెద్ద లింగాపూర్ గ్రామంలో జరగనున్నాయని తెలిపారు. అలాగే వారి కుటుంబానికి మనోధ్యైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని పలువురు ప్రార్థించారు.

## హోరాహోరీగా కబడ్డీ పోరు నిమ్మనపల్లి జట్టు ఘన విజయం

బహుమతులు అందజేసిన సర్పంచ్‌లు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి మండల పరిధిలో జరిగిన కబడ్డీ ఫైనల్ పోరులో హోరాహోరీగా జరిగింది. ఈ పోటీల్లో నిమ్మనపల్లి జట్టు ఘనవిజయం సాధించి ట్రోఫీని కైవసం చేసుకుంది. బుధవారం బోంపల్లి జట్టుతో తలపడ్డ నిమ్మనపల్లి టీం అద్భుతమైన ఆట తీరును కనబరిచి ప్రత్యర్థి జట్టును మట్టికరిపించింది. విజేతగా నిలిచిన నిమ్మనపల్లి జట్టుకు గ్రామ సర్పంచ్ వేల్పుల రమేష్, నిట్టూరు సర్పంచ్ ఆకుల శ్రీనివాస్ బహుమతులు అందించారు. విజేత జట్టుకు రూ.5వేలు, రన్నరపుకు రూ.2వేల5వందలు అందించారు. వీటితో పాటు నిమ్మనపల్లి జట్టుకు రూ.వెయ్యి నూటపదహారును ఇరువురు సర్పంచులు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బొంపల్లి సర్పంచ్ దాడి మోనిక సంతోష్, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దూడూ.. బసవన్న.. ఈటు. రారా ..బసవన్న

**-సంక్రాంతి అంటేనే గంగిరెద్దుల విన్యాసాలు**

**-ఊరూరా అంతగా కనిపించని సందడి**

**-ఉమ్మడి జిల్లాలో గంగిరెద్దుల వారికి ప్రత్యేక గ్రామాలు**

ప్రభాతవార్త కోనరావుపేట:

దూడూ బసవన్న.. ఇటు రారా బస వన్న.. ఉరుకుతూ రారన్నా.. రారా బస వన్నా.. అయ్యగారికి దండం పెట్టు.. అమ్మగారికి దండం పెట్టు.. ఈ ఇంటికి మేలు జరుగుతుందని చెప్పుఖి.. అంటూ గ్రామాల్లో ఇంటింటా తిరుగుతూ బిక్షాటన చేసే గంగిరెద్దుల వారి కుటుంబాల్లో తరాలు మారినకొద్ది వృత్తులూ మారిపోతు న్నాయి. సంక్రాంతి అంటేనే గంగిరెద్దుల వారి సందడి.. బసవన్నలు చేసే విన్యాసా లు.. అవి ఇంటి ముంగిట అడుగుపెడితే శుభమని ప్రజల నమ్మకం.. బసవన్నల కాళ్లు కడిగి మంచి రోజులు రావాలని మొక్కుకుంటారు. ప్రస్తుతం పండుగ వేళ గ్రామాల్లో వారి సందడి కనిపిం చినా, సరైన ఆదరణ లేక అనాధిగా వస్తున్న ఆచారానికి



దూరమై ఆధునికత వైపు అడుగులే స్తున్నారు. తాతాముత్తాల నుంచి వస్తున్న వృత్తిని వదిలేస్తూ వ్యవసాయం, ఇతర పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు సంక్రాంతి అంటేనే ఇంటి ముందు ముగ్గులు కోడిపందాలు గంగరెద్దుల విన్యాసాలు తో ఎంతో ఆహ్లాదకరంగా పండగలు గతంలో జరుపుకునే వారు ఇప్పుడు ఆదరణ కరవై గంగిరెద్దులు కానరావడం లేదు ప్రభుత్వం ఆంధ్ర రాష్టం లాగానే తెలంగాణ రాష్టంలో కూడా సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకోవాలని ప్రజలు కోరుతున్నారు

## ఖమ్మం మహాసభను జయప్రదం చేయండి

తిరుమలగిరి, జనవరి 12 ప్రభాతవార్త :

భారత కమ్యూనిస్టు పార్టీ 100 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జనవరి 18న ఖమ్మంలో జరిగే సిపిఐ బహిరంగ సభను జయప్రదం చేయాలని తిరుమలగిరి మండల కేంద్రంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఖమ్మంలో జరిగే బహిరంగ సభకు వేలాదిమంది కార్యకర్తలు తరలిరావాలని, యువత ఎక్కువగా పాల్గొని భవిష్యత్తు రాజకీయాల వైపు కొనసాగాలని అన్నారు.

# పెన్షనర్లకు ఆదాయపు పన్ను రద్దుకు స్పీడ్ పోస్టు ఉద్యమం

**టీ పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

పెన్షనర్లకు ఆదాయపు పన్ను రద్దు చేయాలని,పాత పెన్షన్ పథకం పునరుద్ధరణకు పీ.ఎఫ్.ఆర్.డి.ఏ.చట్టం రద్దు చేయాలని కేంద్రప్రభుత్వంను కోరుతూ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి,కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ లకు స్పీడ్ పోస్టు ల ద్వారా వినతిపత్రాలు పంపు తున్నామని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ అన్నారు.బుధవారం జిల్లా అసోసియేషన్ కార్యాలయంలో జిల్లా,డివిజన్,మండలాల టీ పెన్షన్ సంఘాల ప్రతినిధులు హరి అశోక్ కుమార్ అధ్యక్షతన సమావేశమయ్యారు. అనంతరం 2026 2027 కేంద్ర బడ్జెట్ 2026 ఫిబ్రవరి 1 ఆదివారం పార్లమెంట్ లో ప్రవేశ పెడుతున్న దృష్ట్యా పెన్షనర్లకి ప్రభుత్వం ప్రతి నెలా ఇచ్చే గౌరవ భృతి పెన్షన్ పై ఆదాయపు పన్ను రద్దు చేయాలని కోరుతూ వినతిపత్రాలు రాసి ప్రధాన పోస్టు అఫీసుకు వెళ్ళి స్పీడ్ పోస్టుద్వారా వినతిపత్రాలు పంపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సి. హన్మంత్ రెడ్డి,ఉపాధ్యక్షులు పూసాల అశోక్ రావు,వెల్ముల ప్రకాష్ రావు,ఎమ్.డి.యాకూబ్,సంయుక్త కార్యదర్శులు నాయిని సంజీవ రావు,ఎమ్.డి.ఇక్బాల్,సయ్యద్ యూసుఫ్, కట్ట గంగాధర్,ఆర్గనైజింగ్ కార్యదర్శులు కే.సత్యనారాయణ,బొబ్బటి కరుణ, విజయలక్ష్మి,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,మెట్ పల్లి అధ్యక్షుడు కే.మురళి,ధర్మపురి అధ్యక్షుడు కే.గంగాధర్,మల్యాల అధ్యక్షుడు ఎమ్.డి.యాకోబు,కార్యదర్శి వీరారెడ్డి, రాయికల్ అధ్యక్షుడు ఎ. రాములు జిల్లా,డివిజన్,మండలాల పెన్షనర్ల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీవారి చక్రస్నానం

## వేడుకల్లో హాజరైన భక్తులు, జువ్వాడి

కోరుట్ల, ప్రభాతవార్త :

పట్టణంలోని అతి పురాతనమైన ఆలయం శ్రీ వేంకటేశ్వర ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా బుధవారం మల్లాపూర్ మండలంలోని కొత్త దామరాజ్ పల్లి గ్రామ గోదావరి నది తీరంలో శ్రీవారికి చక్రస్నాన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోదావరి నది తీరంలో ప్రత్యేక పూజలు అభిషేకార్చనలు చేపట్టారు. ఈ వేడుకల్లో వేలాది మందికి పైగా భక్తులతో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న గోదావరి పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అత్యధికంగా కోరుట్ల నియోజకవర్గం కు నిధులు కేటాయించేలా కృషి చేస్తారని తెలిపారు. అలాగే ఆ స్వామి వారి



కృపా కటాక్షలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యా లతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకులు బీర్నంది నర్సింహచారి మాట్లాడుతూ కోరుట్ల పట్టణంలో కూడా అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అనాదిగా ధనుర్మాస ఉత్సవాలు నిర్వహిస్తుంటామన్నారు. ఇందులో భాగంగా శ్రీ గోదారంగనాథుల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహిస్తుంటామని ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు కోరుట్ల పట్టణం వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి మల్లాపూర్ మండలం కొత్త దామరాజ్ పల్లి గ్రామ సమీపంలోనూ గోదావరి నదిలో శ్రీవారి సుదర్శన చక్రానికి చక్రస్నానం నిర్వహిస్తుంటామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర దేవస్థానం చైర్మన్ ఎతిరాజం నర్సయ్య, ధర్మకర్తలు నేతి శ్రీనివాస్, కటుకం దివాకర్, కోట గంగాధర్, గోడికే రాములు, చిలువేరి విజయకుమార్, చిట్యాల పద్మ, ఆలయ ఈవో ఎం. విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ పేడిపల్లి నర్సయ్య, కోరుట్ల పట్టణ గ్రామ ప్రజలతో పాటు కొత్తధామ్ రాజ్ పల్లి గ్రామ ప్రజలు, భక్తులు, మహిళలు, ఆండాళ్ గోష్టి బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల వార్త



## డిఫెన్స్ ఇవ్ డ్రైవింగ్ పై అవగాహన

కోరుట్ల, ప్రభాతవార్త :



జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు అరైవ్ అలైవ్ ప్రోగ్రాంలో భాగంగా డిఫెన్స్ ఇవ్ డ్రైవింగ్ అనే విషయంపై వాహనదారులకు ఎస్ఐ చిరంజీవి అవగాహన కల్పించారు. కోరుట్ల బస్టాండ్ వద్ద రోడ్డుపై వెళ్తున్న ప్రయాణికులు అందరికీ ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించారు. హెల్మెట్స్ లేకుండా బైక్ పై ప్రయాణం చేసే వారికి, హెల్మెట్ ధరించి రోడ్డుపైన వెళ్తున్న వాడితో రోజాపూలు ఇచ్చివారు కూడా వారిలాగా హెల్మెట్ ధరించాలి అనేసి చెప్పిస్తూ, హెల్మెట్ స్వచ్ఛందంగా ధరించిన వారందరికీ , సీటు బెల్టు పెట్టుకొని కారులో ప్రయాణిస్తున్న వారందరికీ, స్థానిక ఎస్ఐ ఎం. చిరంజీవి వారి సిబ్బంది రోజా పూలు ఇచ్చి వారిని అభినందించారు. డిఫెన్స్ ఇన్ డ్రైవింగ్ లో భాగంగా ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి మోటార్ సైకిల్ మీద ప్రయాణించాలని, కారులో వెళ్ళేటప్పుడు తప్పక సీట్ బెల్ట్ ధరించాలని, వాహనాలను ఓవర్ స్పీడ్ తో కాకుండా నార్మల్ స్పీడ్ తో వెళ్లాలని, తాగి వాహనాలను నడపొద్దని ప్రతి ఒక్కరు కూడా వారి యొక్క ప్రయాణాన్ని ప్రారంభించే ముందు వాళ్ళ కుటుంబ సభ్యులు, భార్యా పిల్లలను గుర్తు చేసుకొని వారి యొక్క ప్రయాణాన్ని కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు

## చిన్నారులకు ఉచితంగా పతంగుల పంపిణీ

### బిజెపి మండల అధ్యక్షుడు

కథలాపూర్ ప్రభాతవార్త



కథలాపూర్ మండలం లోని సిరికొండ గ్రామంలో బుధవారం రోజున సంక్రాంతి పండుగ సందర్భంగా భోగి పండుగ రోజున బీజేపీ మండలాధ్యక్షుడు మల్యాల మారుతి ఆధ్వర్యంలో చిన్నారులకు ఉచితంగా పతంగులు పంపిణీ చేశారు. గాలి పటాల పంపిణీతో ఆ ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొనగా,చిన్నారుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది.సమాజంలో ఐక్యత, సేవాభావనను పెంపొందించాలనే లక్ష్యంతోనే ఈకార్యక్రమం చేపట్టామని మారుతి తెలిపారు.భోగి పండుగ సందర్భంగా పిల్లలకు అనందాన్ని పంచడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. గ్రామ సర్పంచ్ ముదాం రవి,ఉప సర్పంచ్ చిట్యాురి మల్లయ్య, కొడిపెల్లి గోపాల్ రెడ్డి,మల్యాల మారుతి, వెంకటేశ్వరరావు,కాసోజి ప్రతాప్,గాంధారి శ్రీనివాస్,శ్రీకర్,సత్యం,స్వామి, శివ, లింబాద్రి, మహేశ్,లక్ష్మణ్,వినోద్ సురేష్,శేఖర్, శ్రీధర్, శ్రీనివాస్, శ్రీధర్, శివ,నర్సయ్య,రాజేష్,వీరేందర్,దేవరాజం,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు పైడిమడుగు విద్యార్థి ఎంపిక

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన 60 మీటర్ల రన్నింగ్ అండర్ 12 పోటీలో మండలంలోని పైడిమడుగు జడ్పీహెచ్ఎస్ కు చెందిన ఆరవ తరగతి విద్యార్థి బోయిని రిశ్వంత్ ప్రథమ స్థానంలో నిలిచాడు. ఈనెల 18న అదిలాబాద్ జిల్లాలో జరగనున్న రాష్ట్రస్థాయి రన్నింగ్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిరుమళ్ళ ఆనంద్, వ్యాయామ ఉపాధ్యాయురాలు శ్రీలత, ఉపాధ్యాయ బృందం అభినందించారు.




## బీటీ రోడ్డు నిర్మాణానికి 7.80 కోట్ల రూపాయలను మంజూరు

కథలాపూర్ ప్రభాతవార్త

కథలాపూర్ మండల పరిధిలోని గిరిజన గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేసింది. పలు అన్‌కనెక్టెడ్ ఎస్టీ తండాలకు బీటీ రోడ్ల నిర్మాణం కోసం రూ.7 కోట్ల 80 లక్షల ట్రైబల్ వెల్ఫేర్ నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది, ఇందులో భాగంగా భూషణరావుపేట పొలిమేర రోడ్డు నుంచి వాసంగుట్ట తండా వరకు గల రోడ్డు నిర్మాణానికి రూ.1 కోటి 20 లక్షలు నిధులు మంజూరు చేశారు.ఇందుకుగాను భూషణరావుపేట మరియు వాసంగుట్ట తండా కాంగ్రెస్ గ్రామ శాఖల ఆధ్వర్యంలో ప్రజా నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటానికి పాల అభిషేకం చేశారు, ఈ సందర్భం కొత్త చెరువు తండా సర్పంచ్ లక్కవత్ సంతోష్,మాట్లాడుతూఈ నిధులతో గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతులు మెరుగుపడి ప్రజలకు రవాణా సౌకర్యం మరింత సులభమవుతుందని. గిరిజన తండాలను గ్రామాలతో అనుసంధానం చేయడం వలన గిరిజన తండాల అభివృద్ధి సులభతారామోతుందని ప్రజా ప్రభుత్వంలో ఎన్నో తండాలను గ్రామపంచాయతీలుగా చేస్తూ వాటిని పల్లెలు పట్టణాలతో అనుసంధానం చేసేందుకు పెద్ద మొత్తంలో నిధులు వెచ్చించడం జరిగిందని ఆ రోడ్ల వలన ఆ ప్రాంత రైతులకు వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని ఈ సందర్భంగా తెలియజేశారు,మరియు కథలాపూర్ మండలానికి ఇంత పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేసినందుకు గాను మండల స్థానిక కాంగ్రెస్ నాయకులతో పాటు స్థానిక గ్రామల ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు. ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కథలాపూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాయితి నాగరాజ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి అజీమ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పుండ్ర నారాయణరెడ్డి, వైస్ చైర్మన్ పులి శిరీష హరిప్రసాద్, జిల్లా మున్నూరు కాపు అధ్యక్షుడు చెదలు సత్యనారాయణ, కథలాపూర్ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు న్యావ నంది శేఖర్, రాజారాం తండా సర్పంచ్ తిరుపతి నాయక్,ఉప సర్పంచ్ రాజేందర్, పెగ్గర్ల గ్రామ సర్పంచ్ కుంటాల నరేష్, ఏఎంసి డైరెక్టర్ వాకిటి రాజారెడ్డి, కారపు గంగాధర్, ఆకుల శంకర్, భూషణరావుపేట గ్రామ శాఖ అధ్యక్షుడు తలారి మోహన్, మాజీ సర్పంచ్ గడ్డం స్వామి రెడ్డి, గడ్డం చిన్నారెడ్డి, లింగారావు, తిరుపతి రెడ్డి, రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి కల్లెడ గంగాధర్,గోపిడి మధు, గోవింద్ నాయక్, చారి, దాసరి అంజయ్య, భూమయ్య, ముస్కు రాజేశ్వర్ రెడ్డి,కోనాపూర్ ఉప సర్పంచ్ ఉదయ్, ఆపవత్ రాజేష్, కస్తూరి నరేష్, ఇస్రార్లు తండా ఉప సర్పంచ్ గుగులోత్ రమేష్, లతోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు స్థానిక తండ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## శ్రీ శివమార్కండేయ ఆలయానికి రథాన్ని తయారు చేయిస్తున్న సాయిచంద్ కు సన్మానం

కోరుట్ల, ప్రభాతవార్త :

శ్రీ శివమార్కండేయ కోటినవదుర్గ దేవాలయ వార్డుకు చెందిన కలాల సాయిచంద్ దేవాలయలో జరిగే ఉత్సవాలు వినాయక చవితి, దసరా నవరాత్రి ఉత్సవాలు, మార్కండేయ జయంతి, వసంత పంచమి, ఆషాడ బోనాలు,రాఖీ పౌర్ణమి తదితర పండుగలలో ఊరేగింపు శోభాయాత్రల కొరకు ఉపయోగించే రథాన్ని శాశ్వతంగా ఆలయానికి ఉండే విధంగా కలాల సాయిచంద్ తన సొంత ఖర్చుతో తయారు చేయిస్తానని దేవాలయానికి వచ్చి ప్రకటించినారు. ఈ సందర్భంగా ఆలయ పక్షాన స్వామివారి శేషవస్త్రాలు, శాలువాతో సత్కరించి, వారి కుటుంబానికి అమ్మవారి దీవెనలు ఎల్లవేళలా ఉండాలని, కోరిన కోరికలు నెరవేరాలని ఆలయ కమిటీ చైర్మన్ జిల్లా ధనుంజయ్, పద్మశాలి సంఘ అధ్యక్షులు గుంటుక ప్రసాద్, యువత అధ్యక్షులు జక్కుల ప్రవీణ్ కుమార్లు కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘ ప్రధాన కార్యదర్శి బండ్ల రవికుమార్, కోశాధికారి అందె రాజ్ కుమార్, కార్యవర్గ సభ్యులు పడాల గణేష్, యువత ఉపాధ్యక్షులు బండి సురేష్, ప్రధాన కార్యదర్శి చింతకింది ప్రేమ్ కుమార్, సహాయ కార్యదర్శి రాడం మహేందర్, కోశాధికారి రుద్ర విగ్నేష్, కార్యవర్గ సభ్యులు గాజెంగి మనీష్, బైరి ఆనంద్, కస్తూరి కళాధర్, తదితరులు పాల్గొన్నారు.



# సంక్రాంతి సాంప్రదాయ ముగ్గుల పోటీలు

## అంతర్జాతీయ పోటీలో పాల్గొనే మహిళలను సన్మానించిన ఎస్సై, సర్పంచ్

ఓదెల,ప్రభాతవార్త:

ఓదెల మండల కేంద్రంలో శివాలయం వద్ద సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామ సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ ఆధ్వర్యంలో బుధవారం ముగ్గుల పోటీ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ పాల్గొని మహిళలు వేసిన ముగ్గులను తిలకించారు ప్రథమ బహుమతి పేరం అలేఖ్య (ప్రెషర్ కుక్కర్) ద్వితీయ బహుమతి రాందేని సంధ్య (తాంబాలం సేటు) తృతీయ బహుమతి చింతల సహస్ర (హాట్ ప్యాక్) ప్రత్యేక ప్రతిభ చూపి నీటి పైన తెలియాడే ముగ్గు వేసిన నగునూరి సహస్రకు స్పెషల్ ప్రైజు పోటీలో పాల్గొన్న మహిళలందరికీ కౌన్సిలేషన్ బహుమతులు అందజేసి అభినందనలు తెలిపారు అలాగే కరాటే పోటీలు తమ ప్రతిభ కనబరిచి నేపాల్ లో జరిగే ఇంటర్నేషనల్ పోటీలో ఎంపికైన లగిశెట్టి శరణ్య ఎంబడి చందనను ఎస్సై, సర్పంచ్ కె సతీష్ లు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపినారు ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ ఆడపడుచులకు యువకులకు ముగ్గుల పోటీలు నిర్వహించిన సర్పంచ్ సతీష్ కు ఉపసర్పంచ్ శ్రీలత ప్రవీణ్ అలాగే పాలకవర్గానికి పాత్రిక మిత్రులకు అందరికీ భోగి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ జీలకుంట గ్రామంలో అదే విధంగా ఓదెల గ్రామంలో మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని ముగ్గుల పోటీలలో ఎంతో ఉత్సాహంగా మహిళ అధిక సంఖ్యలో పాల్గొన్నారు ముగ్గులు అంటేనే ఆడపడుచులకు అంతమైన ఇష్టం అని అన్నారు అదేవిధంగా ఈ ముగ్గుల ద్వారా మన దేశ సంప్రదాయ సాంస్కృతిని గుర్తుకు తెచ్చే ముగ్గులను మహిళలు ఎంతో కష్టపడి వేసారని ఒక క్రికెట్ మ్యాచ్ లాగా గెలుపులు



ఓటములు సహజమని పాల్గొన్న మహిళలు ముగ్గులను చాలా బాగా వేశారని అన్నారు అలాగే లగిశెట్టి శరణ్య ఎమ్మాడి చందన లు అంతర్జాతీయ కరాటే పోటీలలో పాల్గొనటానికి ఎంపిక అయినందుకు వారికి ప్రత్యేక అభినందనలు తెలుపుతూ వారిని కన్న తల్లిదండ్రులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తారని అన్నారు అలాగే యువతి యువకులు మంచిగా చదువుకొని ఐఏఎస్, ఐపీఎస్ లలో ఉద్యోగం సంపాదించి ఓదెల మండల కేంద్రానికి మంచి పేరు తీసుకురావాలని యువత గంజాయి మత్తుకు బానిసలు కావద్దని చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు బాధ్యత వహించాలని పిల్లలకు ఏమన్నా సమస్య వస్తే వెంటనే తల్లిదండ్రులకు తెలిపి ఆ సమస్య పరిష్కరించుకొని మంచి మార్గంలో నడిచి పేరు ప్రతిష్టను కాపాడుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోపతి శ్రీలత ప్రవీణ్, వార్డు సభ్యులు రాపల్లి రాజయ్య ,రాచర్ల అశోక్, దూలం సదానందం, కొండ్ర లక్ష్మణ్ ,అప్పని తిరుపతి,బుద్దె తిరుమల రవి, పెండం లక్ష్మి ఓదెలు, చింతం తిరుపతి,ముద్దసాని కిరణ్, తోపాటు సిరిగిరి రాజారాం భువనగిరి రాజు ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు నాయకులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన కాంగ్రెస్ నాయకులు

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని మండలం బిట్టుపల్లి గ్రామంలో పోగుల బుచ్చయ్య స్మారక నిర్వహించిన క్రికెట్ పోటీల విజేతలకు బుధవారం కాంగ్రెస్ నాయకులు బహుమతులు అందించారు బిట్టుపల్లి గ్రామ సర్పంచ్ పోగుల లావణ్య మహేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన టోర్నమెంటులో పాల్గొన్న జట్లలో విజేతగా నిలిచిన వారికి వారు బహుమతులు అందించారు.ఈ సందర్భంగా మంథని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఐలి ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న శశిభూషణ్ కాచే మాజీ సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ లు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ లు నిర్వహించడంవల్ల గ్రామీణ క్రీడాకారుల్లో ప్రతిభను వెలికి తీయడానికి దోహదపడుతుందని అన్నారు. ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో క్రీడ మైదానం ఏర్పాటు చేయడానికి కృషికి చేస్తామని గ్రామీణ క్రీడాకారులు జిల్లా స్థాయిలో ప్రతిభను కనబరిచాలని సూచించారు సింగరేణి వారి సౌజన్యంతో క్రీడాకారులకు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. గెలుపొందిన టీమ్ కు రూ.10,016 నగదు బహుమతి రన్నర్ గా నిలిచిన టీమ్ కు రూ. 5,016 నగదు బహుమతి అందజేశారు. గ్రామంలో క్రికెట్ పోటీలు నిర్వహించి యువకుల్లో చైతన్యస్ఫూర్తిని నింపేలా కృషిచేసిన సర్పంచ్ పోగుల లావణ్య మహేందర్ కు బిట్టుపల్లి గద్దలపల్లి గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ ఆరెల్లి కిరణ్ గౌడ్, మాజీ యూత్ అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్, బిట్టుపల్లి ఉప సర్పంచ్ గువ్వల రాజమల్లు, వార్డ్ మెంబర్లు చిలివేరి కోమలత మల్లయ్య, దేవ రమాదేవి సమ్మయ్య, పోగుల లక్ష్మణ్, గువ్వల రమేష్ ,కాంగ్రెస్ నాయకులు పోగుల సాగర్, కోరవేన కుమార్, పుల్లే రవి, రాయినేని కుమార్, వేల్పుల శ్రీనివాస్, చేరుకుతోట భగత్, పోగుల సురేందర్, మాధవరావు మహేష్, తోట మల్లయ్య, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మామిడిపల్లిలో ముగ్గుల సంబురం

**ఉత్సహంగా పాల్గొన మహిళలు, చిన్నారులు**

**ఆకట్టుకున్న రంగవల్లులు**

**బహుమతులను అందజేసిన సర్పంచ్ లక్ష్మారెడ్డి**

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

మండలంలోని మామిడిపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు అంబరాన్నంటాయి. భోగి పర్వదినం పురస్కరించుకొని శ్రీ మహాదేవ శివాలయంలో ఆవరణలో ఏర్పాటు చేసిన వేదికలో పెద్ద ఎత్తున మహిళలు, చిన్నారులు పాల్గొని, సంక్రాంతి పండుగ విశిష్టత కూడిన చిత్రాలతో ముగ్గులు వేసి విశేషంగా అకట్టుకున్నారు. అనంతరం ప్రథమ బమతి గెలిచిన జంగిలి మమత, ద్వితీయ బమతి నూకలమరి మోనిక, తృతీయ బమతి కులేరు శైనితతో పాటు ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి సర్పంచ్ పన్నాల లకార్మ్షెడ్డి, ఉపసర్పంచ్ కాసర్ల పవిత్ర, పాలకవర్గ సభ్యులు బమతులను అందజేశారు. అంతేకాకుండా గ్రామపంచాయతీ కార్మికులకు సైతం బమతులను అందజేశారు. సర్పంచ్ లకార్మ్షెడ్డి మాట్లాడుతూ మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి పోటీలలో



ఉత్సహంగా పాల్గొనడం సంతోషకరమన్నారు. మహిళలు అన్ని రంగాలలో రాణిస్తూ ముగ్గులలో తమ కళా నైపుణ్యాన్ని ప్రదర్శించడం హర్షనీయ మన్నారు. పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞథలు తెలిపారు. ఇక్కడ ప్రధానోపాధ్యాయులు కొడిమ్యాల శ్రీనివాస్, అంగన్‌వాడీ టీచర్లు కస్తూరి స్వఫ్న, లక్షి ్మ, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దాపూర్‌లో వైభవంగా గోదా రంగనాథ స్వామి కళ్యాణం

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో వెలసిన శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయంలో గోదా రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం బుధవారం అత్యంత వైభవంగా జరిగింది.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు వేదమంత్రాల మధ్య స్వామివారి కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ వేడుకను భక్తులు కన్నుల పండువగా తిలకించి,స్వామి వారి కృపకు పాత్రులయ్యారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తొగరు శ్రీనివాస్,మాజీ సర్పంచ్ కంకణాల భారతి జ్యోతి బస్,మాజీ ఎంపిటిసి గొట్టిముక్కల రజిని రవీందర్ రెడ్డి,వార్డు సభ్యులు బుర్ర పద్మ మహేష్ గౌడ్, మధుకర్ రెడ్డి,భాస్కర్ రెడ్డి,శాంతన్ రెడ్డి,సిపెల్లి గోపాలకృష్ణ,వడ్నాల సురేష్,రాజ్ కుమార్,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సుందిళ్ల దేవస్థాన డైరెక్టర్‌కు సన్మానం

రామగిరి, ప్రభాతవార్త:



రామగిరి మండలం సెంటినరీ కాలనీకి చెందిన పురిగిరి క్షత్రియ పెరిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి, ఆర్జీ 3 ఐఎన్‌టియుసి బ్రాంచ్ సెక్రటరీ నరేడ్ల శ్రీనివాసరావు ఇటీవల సుందిళ్లలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి ్డరెక్టర్‌గా నూతన పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా బుధవారం ఆయన నివాసంలో పురిగిరి క్షత్రియ పెరిక సంఘం నాయకులు, టౌన్ అధ్యక్షులు ఉగ్గే కుమార్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని, రాజకీయంగా ఎదగాలని తోటి నాయకులు ఆకాంక్షిస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్, ఉపాధ్యక్షులు దుండే రాజేందర్, మార్త సతీష్, నాయకులు బుద్దే ఉదయ్, కొట్టే భీమయ్య, చింతం మహేందర్, బుద్దే సదానందం, దురిశెట్టి మొగిలి, సందెల కుమారస్వామి, శ్రీరాముల రవీందర్, దుమ్మటి కిరణ్ కుమార్, చింతం కిరణ్ కుమార్, ఉగ్గే కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## గృహజ్యోతి, వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు పత్రాలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

గృహజ్యోతి, వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క సంక్రాంతి పండుగ, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ పంపించిన పత్రాలను పెద్దపెల్లి విద్యుత్ ఎస్ ఈ గంగాధర్ జిల్లా కేంద్రంలోని తెనుగువాడ లబ్ధిదారులకు, శాంతినగర్ టౌన్ 2 విద్యుత్ అధికారుల పరిధి లబ్ధిదారులకు బుధవారం అందజేశారు. జిల్లాలోని గృహజ్యోతి, వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు గురువారం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఆయన వెంట డి ఈ ఆపరేషన్ రాజ బ్రహ్మాచారి, డి ఈ టెక్నికల్ బాలయ్య, డి ఈ ఆపరేషన్ మంథని ప్రభాకర్, ఎస్ఎట బి.శ్రీనివాస్, ఏఈ జగదీష్ తదితరులున్నారు.






# ప్రతి ప్రయాణం సురక్షితం కావాలి

## -అరైవ్ అలైవ్

### సీఐ.అనిల్ కుమార్



**మెట్ పల్లి,ప్రభాతవార్త:** ప్రతి ప్రయాణం సురక్షితం కావాలని ఇందులో భాగంగా అరైవ్ అలైవ్ కార్యక్రమం రాష్ట్ర డిజిపి,జిల్లా ఎస్పీ ల ఆదేశాల మేరకు మెటుపల్లి లో అవగహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు మెటుపల్లి సీఐ అనిల్ కుమార్ అన్నారు.రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రజలలో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించే లక్ష్యంతో అరైవ్ అలైవ్ అనే కార్యక్రమాన్ని బుధవారం పట్టణంలోని శాస్త్రి చౌరస్తా లో,మండలంలోని వివిధ గ్రామాల్లో పోలీసులు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ అనిల్ కుమార్ మాట్లా డుతూ.. ప్రజలు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని,వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పని సరిగా పాటించాలని,హెల్మెట్,సీట్ బెల్ట్ వినియోగం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చని పేర్కొన్నారు.ఎస్ఐ కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనాలు నడపడం,అతి వేగం వంటి కారణాల వల్ల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని అన్నారు.రోడ్డు ప్రమాదాల నివారనకు ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్ ఐ కోరారు. కార్యక్రమంలో భాగంగా ప్రధాన కూడళ్ళలో అవగాహన కోసం ఫ్లెక్సీ లు ఏర్పాటు చేయడం జరిగిందని,పది రోజుల పాటు జరిగే ఈకార్యక్రమంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో సంబంధిత పోలీసు అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# ఆదర్శనగర్ దుర్గాదేవి సేవా సమితి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త :**



ఆదర్శనగర్ దుర్గాదేవి సేవా సమితి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు మెటుపల్లి పట్టణంలోని సంక్రాంతి పండగను పురస్కరించుకొని ఆదర్శనగర్ దుర్గాదేవి సేవా సమితి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఆవరణలో బుధవారం నిర్వహించడం జరిగింది. మహిళలు, విద్యార్థినిలు అధిక సంఖ్యలో పాల్గొని తమ తమ అందమైన ముగ్గులతో వేసి చూపరులను ఆకట్టుకున్నారు. బహుమతుల ప్రదాత తల్లోజీ భాస్కర్ పాల్గొని ఈ ముగ్గుల పోటీలతో పాటు ఇతరత సాంస్కృతిక కార్యక్రమాలను ఆదర్శ దుర్గాదేవి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సందర్భంగా ప్రతి దాంట్లో నేను ముందుండి తమ కుటుంబ సభ్యులుగా పాల్గొని మిమ్మల్ని ఉత్తేజ ప్రకటన పరచడానికి బహుమతులు అందజేయటానికి ఉంటానని పేర్కొన్నారు. విజేతలుగా నిర్ణయించిన వారికి కమిటీ గౌరవాధ్యక్షులు బెజ్జారపు మురళి, అధ్యక్షులు బోండ్ల నరేష్, పూర్వాధ్యక్షులు రాచమల్ల సురేష్, బహుమతి దాత తల్లోజి భాస్కర్ చేతుల మీదుగా సీనియర్, జూనియర్ ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులతో పాటు కన్సోలేషన్ బహుమతులు 50 మందికి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి పాఠశాల కరస్పాండెంట్ ఆనంద్ రెడ్డి, ఎగోలపు శేఖర్, పెప్సీ లక్ష్మణ్ పాసికంటి శ్రీనివాస్, శ్యామ్ పారిపెల్లి గంగాధర్ ప్రకాష్, దాసరి రాజు,శంభోజి శ్రీధర్, గుర్రాల రాధా కిషన్, బొమ్మన చిన్నయ్య,దాత్రిక భూమేశ్వర్, నడిమెట్ల ప్రభాకర్, బొమ్మన రామస్వామి, డానిస్ గౌడ్ కృష్ణ, తదితర వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# క్రిస్టియన్ యూత్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :**



ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన ఆవుల రాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. నిరుపేద కుటుంబానికి చెందిన రావుల రాజు అనారోగ్య కారణంగా మృతి చెందిన విషయం తెలుసుకున్న క్రిస్టియన్ యూత్ సభ్యులు రాజు కుటుంబానికి 30,000 నగదు అంద జేశారు. అలాగే రానున్న రోజుల్లో ఆ కుటుంబానికి అండగా ఉంటామని యూత్ అధ్యక్షుడు రెబ్బటి రాజశేఖర్ తెలిపారు. ఈ కార్య క్రమంలో సభ్యులు ఏలేటి చిన్నారెడ్డి, బొమ్మన గణేష్, గుండెటి రమేష్, కచ్చకాయల సంజీవ్, గుల్లపేట గంగారెడ్డి, గొర్రె ప్రశాంత్, తిమ్మని అరుణ్, రెబ్బటి హనోక్, ఏలేటి శ్రీధర్ రెడ్డి, శ్రీకాంత్, రాములు, రాము, రాజేందర్, రాజేష్, రాజు క్రిస్టియన్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు

**మల్లాపూర్,ప్రభాతవార్త:**



మెటుపల్లి స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో మండలంలోని ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ ఆవరణలో బుధవారం జరుగుతున్న క్రికెట్ ఫైనల్ పోటీలలో మెట్టుపల్లి వెండి బంగారు వర్తక సంఘం అధ్యక్ష,కార్యవర్గం పాల్గొన్నారు. ఇందులో భాగంగా స్వర్ణకార సంఘం ఆహ్వానం మేరకు రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా నిర్వహిస్తున్న క్రికెట్ ఫైనల్ పోటీలను తిలకించి,పోటీలలో పాల్గొన్న మన స్వర్ణకార సంఘ సభ్యులకు ఆల్ ద బెస్ట్ చెప్పి, ఇలాంటి చక్కటి ఆటలు ఆడిపిస్తున్నటువంటి స్వర్ణకార సంఘ అధ్యక్షుడు వంగల మహేష్,వారి కార్యవర్గాన్ని మెటుపల్లి వెండి బంగారు వర్తక సంఘం అధ్యక్షులు బిజ్జారపు నవీన్ తరఫున సన్మానించారు.ఈ కార్య క్రమంలో జగిత్యాల జిల్లా ప్రెస్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు కోటగిరి దశరథం, వెండి బంగారు వర్తక సంఘం ఉపాధ్యక్షుడు గాలిపెల్లి నాగరాజు, సెక్రటరీ తిప్పర్తి వెంకటేష్,సంఘం మాజీ అధ్యక్షులు ఎలేశ్వరం వెంకటనర్సయ్య ,నాయకులు తోగిటి విద్యాసాగర్,శ్రీపాధ సతీష్,నాంపల్లి శ్రీనివాస్, కలికోట లక్ష్మణ్,స్వర్ణకార సంఘ సభ్యులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# రోడ్డు నిబంధనలు పాటించి ప్రాణాలు కాపాడుకుందాం

**వీణవంక, ప్రభాత వార్త:**




రోడ్డు నిబంధనలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలని ఎస్ఐ వెంకట్ రెడ్డి వాహనదారులకు సూచించారు. బుధవారం వీణవంక మండలంలోని హిమ్మత్ నగర్, కొండపాక గ్రామాల్లో వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీణవంక ఎస్ఐ వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని వాహనదారులతో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా హిమ్మత్ నగర్ సర్పంచ్ జడల శ్రీకాంత్, కొండపాక సర్పంచ్ దాట్ల వీరస్వామిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రహదారి నిబంధనలు పాటించకపోవడం వల్లే అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, దీని వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం మత్తులో వాహనం నడపడం ప్రాణాంతకం అని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు నడిపేవారు సీట్ బెల్ట్ ధరించడం తప్పనిసరి అని, అతివేగం ప్రమాదాలకు ప్రధాన కారణం, వేగాన్ని నియంత్రించుకోవాలని సూచించారు. వాహనం నడిపేటప్పుడు మొబైల్ ఫోన్ మాట్లాడటం అత్యంత ప్రమాదకరం అని, ప్రతి వాహనదారుడు తన ప్రాణంతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడేలా బాధ్యతగా వ్యవహరించాలని ఆయన కోరారు. అనంతరం గ్రామస్తులు, వాహనదారులందరూ కలిసి రహదారి నియమాలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేక శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ గెల్లు రమేష్, భాస్కర్ రెడ్డి, రమేష్, కొమురయ్య, భగవాన్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గడప గడపకు సర్పంచ్ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

## నాగారం సర్పంచ్ వినూత్న ఆలోచన

**కోనరావుపేటరూరల్, ప్రభాత వార్త:**



ప్రజల సమస్యల పరిష్కారానికి గడపగడపకు సర్పంచ్ అనే కార్యక్రమంతో గ్రామంలో ఇంటింటా తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసు కుంటున్నాడు నాగారం యువ సర్పంచ్ నాగ భూషణం. కొత్త సంవ త్సరం నుంచి వారానికోసారి గడప గడపకు మన సర్పంచ్" అనే నూతన కార్య క్రమాన్ని సర్పంచ్ చేపట్టారు.కేవలం ఓట్ల సమయంలోనే కాదు, నిరంతరం ప్రజల మధ్య ఉండాలనే ఉద్దేశంతో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం ఈ కార్యక్రమం ద్వారా కలుగుతుందన్నారు.ముఖ్యంగా గ్రామ ప్రజల ఆరోగ్య సంబంధిత సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు...ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు వార్డు సభ్యుడు ఊరడి గంగయ్య,గ్రామస్తులు,నాయకులు తదితరులు ఉన్నారు.

# కన్నుల పండుగ గోదా రంగనాథ స్వామి కల్యాణహోత్సవం

**కోనరావుపేటరూరల్; ప్రభాత వార్త :**

గోదాదేవి రంగనాథ స్వామిల కళ్యాణ మహోత్సవం మల్కపేట రామాలయంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండలం మల్కాపేట గ్రామంలోని రామాలయంలో ఏకాదశి బుధవారం సందర్భంగా అర్చకుల వేదమంత్రోచ్చరణల మధ్య స్వామి వారి కల్యాణం కన్నుల పండుగగా జరిగింది. స్వామివారి కల్యాణ తంతును చల్మెడ లక్ష్మీ నరసింహారావు దంపతులు ఘనంగా జరిపించారు. స్వామి వారి కల్యాణ వేడుకను తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయం ఆవరణం మొత్తం భక్తులతో స్వామివారి సంకీర్తనలతో నిండిపోయింది. ఆలయ అర్చకులు స్వామివారి కల్యాణాన్ని జరిపించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ వేడుకలో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, ఆయా గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.



## క్రీడలు స్నేహభావం పెంపొందిస్తాయి

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామ యువతకు దుబ్బాక శ్రీనివాస్ క్రికెట్ పోటీలను ఏర్పాటు చేశారు. ఈ క్రికెట్ పోటీల ప్రారంభోత్సవానికి కాంగ్రెస్ నాయకులు ఆసరి బాలరాజు యాదవ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అబ్బాడి అనిల్ రెడ్డి లు ముఖ్యఅతిథిలుగా హాజరై టాస్ వేసి క్రికెట్ పోటీలను ప్రారంభించి, క్రీడాకారులను పరిచయం చేసుకొని మాట్లాడారు. ఈ సందర్భంగా యువకులు క్రీడల్లో రాణించాలని అన్నారు. క్రీడలు శారీరక, మానసిక, ఉల్లాసాన్ని కలిగిస్తాయని, స్నేహభావం పెంపొందుతుందని వారు పేర్కొన్నారు. ఈ టోర్నీలో చిన్న లింగాపూర్, దాచారం జట్లు తలపడగా చిన్న లింగాపూర్ జట్టు గెలుపొందగా అందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారునికి బిఆర్ఎస్ నాయకులు అబ్బాడి అనిల్ రెడ్డి నగదు రూపంలోమ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆసరి బాలరాజు యాదవ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అబ్బాడి అనిల్ రెడ్డి, దుబ్బాక శ్రీనివాస్, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా గోదాదేవి కళ్యాణం

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :



సిరిసిల్లలో అంగరంగ వైభవంగా ధనుర్మాస వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం పట్టణంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో గోదారంగనాథుల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో పుష్పాలంకరణలు, దీపాలంకరణలతో అలం కరించారు. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు మాడంరాజు కృష్ణమాచార్యులు, నమిలికొండ జయవర్ధన్, సుకుమార్, ఆలయ ఈవో మారుతీరావు ఏఈఓ రవీందర్, తదితరులు పాల్గొన్నారు .

## ఆయా గ్రామాల్లో ముగ్గుల పోటీలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



మండలములోని వల్లంపట్లతో పాటు ఆయా గ్రామాలలో సర్పంచుల ఆధ్వర్యంలో మహిళలకు బుధవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. వల్లంపట్లలోసర్పంచ్ నేరెళ్ళ విజయ్ మరియు శ్రీనిధి హెర్బల్ హెయిర్ అయిల్ ఆధ్వర్యంలో జరిగిన సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించగా ప్రథమ బహుమతి నాయిని అక్షయ, ద్వితీయ బహుమతి మందాల సౌజన్య, తృతీయ బహుమతి కాసారపు ద్రాక్షాయని గెల్చుకున్నారు. గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ మండల సమాఖ్య అధ్యక్షురాలు కట్ట సౌమ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రసాద్, వార్డు సభ్యులు మాందాల నరేందర్, బోయిని రుచిత, కర్ర సులోచన, లింగంపల్లి నాగరాజు, నాయకులు గజ్జెల రాజశేఖర్, రాగుల అరవింద కిషోర్, మ్యాకల శ్రీనివాస్, సత్యానారి, నాయిని మహేందర్, ఎల్లయ్య, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## దీక్ష భగ్నం చేసిన పోలీసులు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త :



మండలములోఉన్న పలు సమస్యల పరిష్కారం కోసం రాకేష్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షను మంగళవారం అర్ధరాత్రి పోలీసులు భగ్నం చేశారు. సిరిసిల్ల పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ ప్రజా సమస్యలు పట్టని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను గ్రామాల్లో అడ్డుకుంటామని అన్నారు. రానున్న రోజుల్లో సమస్యల సాధనే లక్ష్యంగా ఉద్యమ కార్యాచరణ ఏర్పాటు చేసి ప్రకటించడం జరుగుతుందని హెచ్చరించారు.

## ఘనంగా గోదా రంగనాథుల కళ్యాణం

### కళ్యాణానికి హాజరైన కాంగ్రెస్ ఫిషరీష్ ప్రధాన కార్యదర్శి ప్రశాంత్

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండలం తాడూరు గ్రామంలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి దేవాలయంలో శ్రీ గోదాదేవి రంగనాయకుల స్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం గోదారంగనాథుల కళ్యాణానికి హాజరైన కాంగ్రెస్ ఫిషరీష్ ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ ను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సదానందం, ఉప సర్పంచ్ శ్రీధర్, మాజీ సర్పంచ్ నవీన్ రావు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు..

## మాజీ ఉపసర్పంచ్ అల్వాల సాయిరాం ఔదార్యం

### బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండలం టెక్స్ టైల్ పార్క్ ఇందిరమ్మ కాలనీ కి చెందిన బూర్ల లక్ష్మీనారాయణ మంగళవారం రోజున అనారోగ్యంతో మృతి చెందారు. నిరుపేద కుటుంబానికి చెందిన బూర్ల లక్ష్మీనారాయణ కుటుంబాన్ని మాజీ ఉపసర్పంచ్ అల్వాల సాయిరాం పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆపద సమయంలోకుటుంబానికి అండగా నిలిచిన మాజీ ఉపసర్పంచ్ సాయిరాంకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వేముల నరేష్, వేముల కిషన్, గంగం ప్రశాంత్, చిట్యాల నరసయ్య, గాజుల రాకేష్ పాల్గొన్నారు..

# సిరిసిల్ల వార్త



## నాగంపేటలో ఘనంగా ముగ్గుల పోటీలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని గంభీరావుపేట మండలం నాగంపేట గ్రామంలో బుధవారము ముగ్గుల పోటీలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మద్దుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీ ఆవరణలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. పెద్ద ఎత్తున మహిళలు ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు. ముగ్గుల పోటీలలో పాల్గొని విజేతలైన మహిళలకు ప్రథమ, ద్వితీయ బహుమతులను సర్పంచ్ చేతుల మీదుగా అందజేశారు. పోటీల్లో పాల్గొన్న మహిళలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శనిగరం బాలయ్య, ఉప సర్పంచ్ నవీన్, మాజీ ఎంపీటీసీ మెరుగు నాగభూషణం లతోపాటు పంచాయతీ పాలకవర్గ సభ్యులు తదితర మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గండి లచ్చపేటలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

### బిఆర్ఎస్ నేత బండి దేవేందర్ ఆధ్వర్యంలో

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండలం గండి లచ్చపేట గ్రామంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఫ్యాక్స్ డైరెక్టర్ బండి దేవేందర్ యాదవ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఆవరణలో సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలకు సర్పంచ్ జంగిటి అంజయ్య, ఉప సర్పంచ్ పుట్ట భాను లు హాజరై ముగ్గుల పోటీలను పరిశీలించారు. ఈ పోటీలో మహిళలు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొని ముగ్గులు వేశారు. ఈ ముగ్గుల పోటీలో విజేతలుగా మొదటి బహుమతి కాసారపు హరీష, రెండో బహుమతి బల్లెపు ప్రసన్న, మూడో బహుమతి పొట్లోళ్ల శ్రావణి లు నిలిచారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీ నిర్వాహకుడు బండి దేవేందర్ యాదవ్ మాట్లాడుతూ ముగ్గుల పోటీలో విజేతలుగా నిలిచిన వారికి మొదటి బహుమతి 3000 రూపాయల పట్టుచీర, రెండో బహుమతి 2000 రూపాయల చీర, మూడో బహుమతి 1000 రూపాయల చీర అందివ్వడం జరుగుతుందన్నారు. అనంతరం సంక్రాంతి పండుగ పర్వదిన సందర్భంగా మండల ప్రజలకు, గ్రామస్తులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జంగిటి అంజయ్య, ఉపసర్పంచ్ పుట్ట భాను, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బండి దేవేందర్ యాదవ్, వార్డు మెంబర్లు పుట్ట దేవరాజ్, భామనగారి రవి, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు బోన్ల శ్రీశైలం, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బుచ్చన్న గారి శ్రీనివాస్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బల్లెపు శ్రీనివాస్, నాయకులు పొన్నం శంకర్, దేవుని రమేష్, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మండేపల్లిలో కాట్రేగుల కార్యక్రమం

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:** తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామంలో రాములవారి గుట్ట వద్ద సంక్రాంతి సందర్భంగా పశువులకు జాజు, నూనె రాసి కాట్రేగుల కార్యక్రమాన్ని గ్రామస్తులు నిర్వహించారు. రైతులు పశువులను దైవంగా భావించి ఈ కార్యక్రమం చేపట్టారు. అంతరించిపోతున్న సాంస్కృతి, సంప్రదాయాలను పునరుద్ధరించే సందర్భంలో సర్పంచ్ గాధగొనిసాగర్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. శీతాకాలంలో పశువులకు వచ్చే గాలి కుట్టు వంటి వ్యాధుల నుండి రక్షణ లభిస్తుందని మంటల వేడి, పొగ పశువుల ఆరోగ్యానికి మేలు చేస్తుందని రైతులు నమ్ముతారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ గాధగొనిసాగర్, ఉప సర్పంచ్ యాస సందీప్, వార్డ్ మెంబర్ అమరగొండ ప్రభుదాస్, మూర్తి మైపాల్ రెడ్డి, రాగి పెల్లి కిష్టారెడ్డి, ఆసాని మైపాల్ రెడ్డి, కరోబార్ దూర్మట్ల లచ్చిరెడ్డి, హరి కృష్ణ, కొమ్మెట దేవయ్య, దాసరి దేవయ్య, కొల మల్లేశం రైతులు తదితరులు పాల్గొన్నారు.



# విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో మరింతగా ముందుకు రావాలి

-పురిగిరి క్షత్రియ రామగుండం కార్పొరేషన్

పెరిక కుల సంఘ సర్వసభ్య సమావేశం

-నూతన సంవత్సర 2026 క్యాలెండర్ ఆవిష్కరణ






పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: పెరిక కులస్తులు విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో మరింతగా ముందుకు రావాలని రాష్ట్ర పెరిక సంఘం మహిళా నాయకురాలు కందుల సంధ్యారాణి, రామగుండం ఎల్ఐసి మేనేజర్ గోపతి మల్లేశం అన్నారు. పురిగిరి క్షత్రియ రామగుండం కార్పొరేషన్ పెరిక కుల సంఘం కమిటీ ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రశాంత్ నగర్‌లో బుధవారం సర్వసభ్య సమావేశం జరిగింది. ముఖ్య అతిథులుగా వారు హాజరై నూతన సంవత్సర 2026 క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ యువత సంఘటితంగా పనిచేస్తే సమాజానికి మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా బలపడాలని, అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి అందేలా సంఘం నాయకులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ పెరిక సంఘం అధ్యక్షులు పోతరాజు అంజయ్య, ప్రధాన కార్యదర్శి మారుత రాజేశం, కోశాధికారి కందుల సత్యనారాయణ, ఉపాధ్యక్షులు మీస రఘురాం, బోళ్ల చంద్రశేఖర్, గోపతి కనకరాజు, ఎంబడి కొమురయ్య, పోకల నాగయ్య, ప్రచార కార్యదర్శులు బుద్దె సత్యనారాయణ, మీస వికాస్, బోడకుంటి చొక్కయ్య, బండి చంద్రమోళి, కానిగంటి శ్రీనివాస్, దుండె మల్లేశం, లగిశెట్టి చంద్రమోళి, ఆళ్ల సత్యనారాయణ, పెట్టెం రాములు, అచ్చ వేణు, కోటరాజు, మద్ది కుమార్, బేర ఈశ్వరయ్య, ఇత్తినేని రాము, అల్లం సత్తయ్య, బోడకుంటి లక్ష్మణ్, కోడూరు తిరుపతి, పిట్టెం వెంకటేశ్వర్లు, కందుల సతీష్, కోడూరు ప్రవీణ్, లగిశెట్టి మధు, మీస కనకరాజు, ఆకుల సత్యనారాయణ, మైదం శెట్టి లక్ష్మణ్, కందుల శ్రీనివాస్, మధుకర్ తదితరులున్నారు.

## తుంగూరులో డిఫెన్స్ డ్రైవింగ్ ప్రోగ్రాం

బీర్‌పూర్ ప్రభాతవార్త:




జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో రోడ్డు భద్రత లో భాగంగా నిర్వహిస్తున్న అరైవ్ , అలైవ్ ప్రోగ్రాంలో భాగంగా రెండవ రోజు తుంగూరు గ్రామంలో ఎస్.ఐ రాజు ఆధ్వర్యంలో డిఫెన్స్ డ్రైవింగ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఫెన్స్ డ్రైవింగ్ యొక్క ముఖ్య సూత్రాలను ఎస్ఐ ప్రజలకు వివరించారు. ఎప్పుడు అప్రమత్తంగా ఉండాలని, సురక్షిత దూరం పాటించాలని, వేగ నియంత్రణ పాటించాలని, ట్రాఫిక్ నియమాలు గౌరవించాలి, ఇతర డ్రైవర్లను ముందే అంచనా వేయాలి, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా డ్రైవ్ చేయాలి, మద్యం సేవించి వాహనం నడపకూడదు అని డిఫెన్స్ డ్రైవింగ్ యొక్క ముఖ్య సూత్రాలను వివరించి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీర్పూర్ మండలం పోలీస్ అధికారులు, తుంగూరు గ్రామ ప్రజలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాయికల్ పట్టణంలో డిఫెన్స్ డ్రైవింగ్ ప్రోగ్రాం

రాయికల్ ప్రభాత వార్త:




జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలో రోడ్డు భద్రత లో భాగంగా నిర్వహిస్తున్న అరైవ్ , అలైవ్ ప్రోగ్రాంలో భాగంగా రెండవ రోజు రాయికల్ బస్టాండ్ లో ఎస్.ఐ సుధీర్ రావు ఆధ్వర్యంలో డిఫెన్స్ డ్రైవింగ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఫెన్స్ డ్రైవింగ్ యొక్క ముఖ్య సూత్రాలను ఎస్ఐ సుధీర్ రావు ప్రజలకు వివరించారు. ఎప్పుడు అప్రమత్తంగా ఉండాలని, సురక్షి త దూరం పాటించాలని, వేగ నియంత్రణ పాటించాలని, ట్రాఫిక్ నియమాలు గౌరవించాలి, ఇతర డ్రైవర్లను ముందే అంచనా వేయాలి, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా డ్రైవ్ చేయాలి, మద్యం సేవించి వాహనం నడపకూడదు అని డిఫెన్స్ డ్రైవింగ్ యొక్క ముఖ్య సూత్రాలను వివరించి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మండల పోలీస్ అధికారులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న సందేశాత్మక ముగ్గు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మంగళవారం జగిత్యాలలో జరిగిన ముగ్గుల పోటీలలో జగిత్యాల కు చెందిన యూట్యూబ్ స్టార్ దేశవేని మమత రైతు లేనిదే రాజ్యం లేదు... జవాన్ లేకపోతే దేశానికి రక్షణ లేదు అనే నినాదంతో పలు రకాల అందమైన రంగులతో వేసిన ముగ్గు పలువురి ప్రశంసలను అందుకుంది. ముగ్గులో సందేశాన్ని చూపించడం నాకు చాలా ఆనందంగా ఉందని, వివిధ రకాలైన అందమైన ముగ్గులు వేయడం నా అభిరుచి అని మమత అన్నారు.

## నిబంధనకు విరుద్ధంగా ఆస్పత్రి నిర్వహణ

### పార్కింగ్ సమస్యతో ప్రయాణికుల ఇబ్బందులు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త: జగిత్యాల పట్టణంలోని జంబిగద్దె సమీపాన గల ఓ డెంటల్ ఆసుపత్రి భవన నిర్మాణం నిబంధనలకు విరుద్ధంగా ఉండగా, ఆస్పత్రి నిర్వాహకులు సైతం నిబంధనలను పాటించడం లేదని , ఆస్పత్రిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు పేర్కొంటున్నారు. గ్రౌండ్ ఫ్లోర్ లో ఆస్పత్రి నిర్వహిస్తుండగా, ఫైన ఫ్లోర్ లో కమర్షియల్ గా ఓ డయాగ్నస్టిక్ సెంటర్ కు అద్దెకిచ్చారు. డెంటల్ ఆస్పత్రికి వచ్చే రోగులకు సరైన పార్కింగ్ లేకపోగా డయాగ్నస్టిక్ సెంటర్ కు వైద్య పరీక్షల కోసం వాహనాల్లో వచ్చే వారికి పార్కింగ్ సమస్య మరింత ఎదురవుతుంది. కమర్షియల్ గా భవనంలోని ఫ్లోర్ లను అద్దకు ఇచ్చినప్పుడు దానికి అనుగుణంగా పార్కింగ్ ను చూపించాల్సిన బాధ్యత భవన యజమానులపై ఉంటుంది. వైద్య పరీక్షలకు వచ్చేవారు భవనం ముందు కారు నిలిపితే భవన యజమాని, సిబ్బంది వాహన దారులపై దురుసుగా మాట్లాడుతున్నారని వైద్య పరీక్షలకు వచ్చేవారు పేర్కొంటున్నారు. భవన నిర్మాణం సైతం మున్సి పాలిటీ పర్మిషన్ ప్రకారం నిర్మించలేదని, పార్కింగ్ సమస్యతో రోడ్డుపై వెళ్లే ప్రయాణికులకు సైతం ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు విమర్శిస్తున్నారు. దీనిపై కొందరు మున్సి పాలిటీ కార్యాలయంలో ఫిర్యాదు చేస్తామని సైతం చర్చించుకుంటున్నారు. సంబంధిత అధికారులు దీనిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.




# జగిత్యాల వార్త

## ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:





జగిత్యాల మండలం రూరల్ కల్లెడగ్రామంలో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి సర్పంచ్ సిహెచ్.గంగోత్రి వరపరామ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు గ్రామంలో పండుగ వాతావరణాన్ని నింపాయి.ముగ్గుల పోటీల్లో మొత్తం 22 పోటి టీమ్‌లతో 44 మంది ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ పోటీల్లో మొదటి బహుమతి గోళ్ళ ఆరాధ్య టీం,రెండవ బహుమతి సంగ అభిలాష,అండ్ శ్రీజ టీంమూడవ బహుమతి కారుణ్య టీం గెలుచుకున్నారు విజేతలతో పాటు పాల్గొన్న అందరికీ బహుమతులు అందజేసి ప్రోత్సహించారు ఈ కార్యక్రమానికి ఇండస్ఇండ్ బ్యాంక్ బృందం తమ వంతు సహకారాన్ని అందించింది.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్,వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్ మహేశ్వర్ రావు,మాజీ ఎంపీటీసీ అంకతి రాజన్న,అంగన్వాడీ కార్యకర్తలు ఎస్ సి ఆర్ పి టీం సభ్యులు పిల్లలు,పెద్దలు,యువత పాల్గొన్నారు.

## హనుమాన్ వాడలో భక్తి శ్రద్ధలతో భోగి పండుగ

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



పట్టణంలోని హనుమాన్ వాడలో భోగి పండగా వేడుకలు జరుపుకున్నారు ఉదయాన్నే భోగి పండుగ వేళ ప్రధానమైనది భోగి మంటలు భోగి మంటలు అంటే కేవలం నిప్పు పెట్టడం కాదు. ఇది గతాన్ని వదిలి భవిష్యత్తును సానుకూలంగా ఆహ్వానించడానికి ప్రతీక. అయితే నేటి ఆధునిక యుగం లో భోగి మంటలు అంటే పాత వస్తువులు కాల్చడం అనేలా చేస్తున్నారు. ఈనేపథ్యంలో సంక్రాంతి పండుగలో భాగంగా మొదటి రోజైన భోగి పండుగ రోజు జరిపే ముఖ్యమైన వేడుక భోగి మంటలు గతం తాలూకు కష్ట నష్టాలను ఆ మంటల్లో తగలబెట్టి భౌతిక ఆధ్యాత్మిక శుద్ధిని సాధించి కొత్త ప్రయాణాన్ని, సుఖ సంతోషాలను కోరుకుంటారు. దక్షిణాయణంలో ఎదురైన కష్టాలు, బాధలు, చెడు అలవాట్లను భోగి మంటల ద్వారా అగ్ని దేవుడికి సమర్పించి, రాబోయే ఉత్తరాయణంలో సుఖసంతోషాలతో, సానుకూల శక్తితో ముందుకు సాగాలని కోరుకుంటూ ఈ భోగి మంటల వేడుక జరుపుకుంటారని ఉత్సవ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు అడప గంగారాం, ఉపాధ్యక్షులు కూతురి నరేందర్, ప్రధాన కార్యదర్శి జున్ను సంతోష్, కోశాధికారి చిత్తారి లింగారెడ్డి, చింతల గంగాధర్, చందా రాధా కిషన్, జున్ను నాగరాజు, కూతురి శేఖర్, మేళ్ళ కిరణ్, తుమ్మనపెల్లి సంతోష్, ఏనుగుల రాజేందర్, ముద్దం రాము, వేముల గోపాల్, శ్రీనివాస్, రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

## రంగనాయకుల గుట్ట వద్ద ఘనంగా ఎడ్ల బండ్ల ఊరేగింపు

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ పట్టణ శివారులోని రంగనాయకుల గుట్ట వద్ద గల వాటి మీద ఆంజనేయస్వామి జ్ఞాన సరస్వతి దేవి ఆలయంలో భోగి పండుగ సందర్భంగా బుధవారం ఎడ్లబండ్ల ఊరేగింపు ప్రత్యేక పూజలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ గండె శ్రీనివాస్ మాట్లాడుతూ...



ఈ ఏడాది పాడి పంటలు సమృద్ధిగా పండాలని, రైతులకు మంచి దిగుబడి రావాలని ఆ దేవుని దయతో రావాలని అన్నారు. ఈ సందర్భంగా పలువురు ఎడ్లబండ్లతో రైతులు ఆలయం చుట్టూ ప్రదక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శాస్త్రోక్తంగా పూజలు, హోమాలు నిర్వహించగా గ్రామ రైతులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు తిరునగరి తిరుమలయ్య, కుర్లి ప్రదీప్, ఆలయ కమిటీ సభ్యులు అపరాజ ముత్యం రాజు, గుంటి ఆంజనేయులు పాల్గొన్నార

## 50 వసంతాల సమ్మక్క-సారలమ్మ జాతరను విజయవంతం చేయాలి

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండల కేంద్రంలో మినీ మేడారంగా ప్రసిద్ది చెందిన సమ్మక్క – సారలమ్మ జాతర ఈ ఏడాది 50 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు మొదలయ్యాయి. బుధవారం గ్రామస్తులతో కలిసి యుప్ టివి అధినేత పాడి ఉదయానందన్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి జాతర పనులను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1976లో పాడి సుధాకర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభమైన ఈ జాతర, ప్రస్తుతం పాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా కొనసాగుతూ నేటికి 50 ఏళ్లు పూర్తి చేసుకోవడం సంతోషదాయకమన్నారు. రాజకీయాలకు అతీతంగా, మన సంస్కృతీ, సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఈ ఉత్సవాలను నిర్వహించాలని ఆయన కోరారు. ప్రతి రెండు ఏళ్లకోసారి జరిగే ఈ జాతరకు పొరుగు రాష్ట్రాల నుండి కూడా భక్తులు వేల సంఖ్యలో తరలివస్తారని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల వసతులు కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. స్వచ్ఛమైన త్రాగునీరు, వసతి గృహాలు, 24 గంటల



వైద్య సదుపాయం, నిరంతర విద్యుత్ సరఫరా, భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సు సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రఘుపాల్ రెడ్డి, దాసారపు ప్రభాకర్, సర్పంచ్ సారమ్మ సారయ్య, అమృత ప్రభాకర్, మధుకర్ రెడ్డి, మడుగురి సమ్మిరెడ్డి, హమీద్, మేకల సమ్మిరెడ్డి, మౌటం విష్ణు, లక్ష్మణ్, కొమురయ్య, బిక్షపతి, రాజు, చిట్టి బాబురావులతో పాటు వివిధ కుల సంఘాల నాయకులు, మహిళలు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. భక్తులందరూ ఈ జాతరలో పాల్గొని అమ్మవార్ల ఆశీస్సులు పొందాలని ఉదయానందన్ రెడ్డి కోరారు.

## మల్లన్నపల్లెలో ముగ్గుల పోటీలు

**వీణవంక, ప్రభాత వార్త:**

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామాల్లో నూతన ఉత్సాహాన్ని నింపడంతో పాటు, యువతలో సామాజిక మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో వీణవంక మండలంలోని మల్లన్నపల్లె గ్రామంలో ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గ్రామ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని, రంగురంగుల ముగ్గులతో గ్రామాన్నంతా కళాత్మకంగా తీర్చిదిద్దారు. సంక్రాంతి విశిష్టత ఉట్టిపడేలా వేసిన ముగ్గులు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కలకొండ సరోజన – మధుకర్ రెడ్డి మాట్లాడుతూ... పండుగ వేళ మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి, వారిలో ఆరోగ్యకరమైన పోటీ తత్వాన్ని పెంచడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. మహిళలు స్వచ్ఛందంగా, ఉత్సాహంగా పాల్గొని ఈ పోటీలను విజయవంతం చేయడం సంతోషదాయకమని ఆమె పేర్కొన్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్



మండల రాజు, గట్టయ్య, ప్రశాంత్, చింతల రాజు, గాజుల సదయ్య, పోత రవేన రవి, కుమార్, కొమురయ్య, రాజ్ కుమార్, మండల శ్రీకాంత్, గగన్ తో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు, యువత, చిన్నారులు పాల్గొన్నారు.

## విప్రో కంపెనీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు..

**మానకొండూర్, ప్రభాతవార్త:**

మానకొండూరు మండల కేంద్రంలో గడి మహల్ సమీపంలో బుధవారం విప్రో కంపెనీ వారి ఆధ్వర్యంలో సంతూర్ సంక్రాంతి రంగోలి ముగ్గుల




పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న మొదటి బహుమతి, రెండవ, మూడవ, నాలుగో బహుమతి వారితోపాటు పాల్గొన్న కన్సోలేషన్ వదిమందికి బహుమతులు అందజేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యఅతిథిగా మాజీ జెడ్పిటిసి శేఖర్ గౌడ్, ప్రొఫెసర్ మమత, వార్డు మెంబర్లు జూలపెల్లి రఘు , భాషబోయిన ప్రదీప్ , శ్రీ సాయి ఎంటర్ప్రైజెస్ డిస్ట్రిబ్యూటర్ అనిల్ కుమార్ , జె ఎస్ ఒ అనిల్ రాజు, వార్డు సభ్యులు జూలపల్లి రఘు, భాష బోయిన ప్రదీప్ , రంజిత్, మహిళలు పాల్గొన్నారు.

## గృహ జ్యోతి లబ్ధిదారులకు సంక్రాంతి శుభాకాంక్షలు

**చిగురుమామిడి, ప్రభాత వార్త:**

తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల్లో భాగంగా అర్హులైన ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పంపిణీ లో



చిగురుమామిడి మండలంలో వివిధ గ్రామాల గృహ జ్యోతి లబ్ధిదారులకు బుధవారం రోజున విద్యుత్ శాఖ అధికారులు ప్రభుత్వం పంపిన లేఖ లను వారి గృహాల వద్దకే నేరుగా వెళ్లి అందజేశారు. అననంతరం సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ ఎం ప్రకాశ తోపాటుగా పలు గ్రామాల విద్యుత్ లైన్ మెన్లు, ఎల్బర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. గృహ జ్యోతి సబ్సిడీ పక్కాగా అమలు చేస్తున్న ప్రభుత్వానికి, విద్యుత్ శాఖకు, అధికారులకు సిబ్బందికి ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## రాజకీయ నాయకులతో మున్సిపల్ కమీషనర్ సమావేశం

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

పురపాలక సంఘ 2వ సాధారణ ఎన్నికలు - 2026 ను పురస్కరించుకొని హుజురాబాద్ మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూతుల ఏర్పాటు పై బుధవారం రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించినట్లు హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనల ప్రకారం హుజురాబాద్ పురపాలక సంఘం పరిధిలో మొత్తం 30 ఎన్నికల వార్డులకు సంబంధించి గుర్తించిన మొత్తం 60 పోలింగ్ బూతుల చిత్తు జాబితా ముసాయిదా రూపొందించామని అన్నారు. ఈ జాబితాలో ఏవైనా మార్పులు, చేర్పులు కావాలనుకునే రాజకీయ పార్టీలు సూచనలు చేయాలని అన్నారు. వారిచ్చిన సూచనలను పరిగణలోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ ఆర్. భూపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుపతి, బిజెపి అధ్యక్షులు తూర్పాటి రాజు, టిడిపి అధ్యక్షులు రామగిరి అంకూస్, సిపిఐ అధ్యక్షులు రాజు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ అభినవ్ తదితరులు పాల్గొన్నారు.






## NTV జర్నలిస్ట్ ల అక్రమ అరెస్ట్ లను నిరసిస్తూ జర్నలిస్ట్ ల నిరసన...

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ లో జర్నలిస్టుల అక్రమ అరెస్టులను నిరసిస్తూ జర్నలిస్ట్ లు నిరసన వ్యక్తం చేశారు.తిమ్మాపూర్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు



పాల్గొన్నారు.ఎన్టీవీ ఇన్పుట్ ఎడిటర్ దొంతు రమేష్, రిపోర్టర్లు చారి, సుధీర్లను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బత్తుల రాకేష్ మాట్లాడుతూజర్నలిస్టుల పట్ల ప్రభుత్వ వైఖరి ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారిందని అన్నారుఅక్రమంగా అరెస్టు చేసిన జర్నలిస్టులను బేషరతుగా వెంటనే విడుదల చేయాలని, జర్నలిస్టుల భద్రతను ప్రభుత్వం హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.మీడియా స్వేచ్ఛను కాపాడాలని, పాత్రికేయుల హక్కులను గౌరవించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ లు వేల్పుల రాజు, ముస్కు లక్ష్మారెడ్డి,సిరిసిల్ల అనిల్ కుమార్ నాగెల్లి ఆంజనేయులు, ఎండి రహిమోద్దీన్, కొంపెల్లి సతీష్, జావ నాగరాజు,గొనె విష్ణు బొమ్మిడి విజయ్ కొమ్మెర రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## వైభావంగా గోదా రంగనాధ స్వామి కళ్యాణం...

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :**



తిమ్మాపూర్ మండలంలోని నేదునూరు గ్రామంలో గోదా రంగనాథ స్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు ఈ కళ్యాణానికి గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఒంటెల శ్రీనివాస్ రెడ్డి, నారాయణరెడ్డి, మల్లారెడ్డి, రవీందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, పాతిరెడ్డి రాజిరెడ్డి, నేదునూరు సంపత్, నేదునూరు సది,, కాల్వ ఐలయ్య గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

## వైభవంగా గోదా దేవి కళ్యాణం...

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండల కేంద్రంలోని శ్రీ సీతా రామ చంద్రస్వామి దేవాలయంలో భోగి సందర్భంగా గోదా దేవి కళ్యాణం అంగరంగా వైభవంగా జరిగింది. ఈ పూజలో గ్రామంలోని భక్తులు పాల్గొని స్వామి వారి ఉత్సవాన్ని దిగ్విజయం చేశారు. పూజా కార్యక్రమంలో పరాశరం సత్యనారాయణ చార్యులు, పరాశరం రామాచార్యులు, పరాశరం వెంకటా చార్యులు, రాఘవ చార్యులు, కందడై తిరువెంగలా చార్యులు, భక్తులు పాల్గొన్నారు. గోదా దేవి కళ్యాణాన్ని భక్తులు శ్రద్ధాభక్తులతో జరిపారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, కార్యక్రమాలు జరిగాయి. భక్తులు స్వామి వారిని దర్శించుకుని తమ మతతాంబులను తెలిపారు. గోదా దేవి కళ్యాణం సందర్భంగా దేవాలయం అంతా రంగోలి



చిత్రాలతో, తోరణాలతో అలంకరించారు. భక్తులకు ప్రసాదాలు, పులిహోర, పొంగలి, వడలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు స్వామి వారి ఆశీస్సులు పొంది, తమ ఇంటిల్లో సిరి సంపదలు, ఆరోగ్యం, అష్టైశ్వర్యాలు కలగాలని కోరారు.

# పెసరుబండ పీఠంపై పగ్గాలు చేపట్టే ఆ మహిళామణి ఎవరు..?
## బిసి మహిళ..? ఎస్సీ మహిళ.. ?

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:
నాటి కరీంగనర్ జిల్లాలో పూర్వం నుండి నిన్న, మొన్నటి వరకు రాష్ట్రానికే వ్యాపార కేంద్రమైన పెసరుబండగా పిలువబడే (జమ్మికుంట) పట్టణం 1956 పంచాయిత్ రాజ్ ఏర్పాడిన నాటి నుండి నాటి జమ్మికుంట గ్రామపంచాయితీని గానీ, నిన్నటి నగరపంచాయితీగానీ, అంచలంచెలుగా ఎదిగిన నేటి మున్సిపాలిటీనిగానీ, 70 సంవత్సరాల చరిత్రలో రాజ్యాంగ పరమైన రిజర్వేషన్లలో ఏ ఒక్క మహిళకు అవకాశం దక్కలేదంటే ఈ ప్రాంతంలో అధినేతలుగా, ఎమ్మెల్యేలుగా, ఎంపిలుగా, మంత్రులుగా చలామణి అయిన నేతలు ఎక్కడ మహిళలకు పట్టగట్టిన చరిత్ర ఈ పెసరబండ చరిత్రలో లిఖించలేదు అంటే అతిశయోక్తి కాదు. ఉత్తర తెలంగాణ ప్రాంతంలో వ్యాపార కేంద్రంగా చలామణి అవుతున్న నాటి పెసరబండ, నాటి జమ్మికుంట పట్టణాన్ని ఆనాడు 1962వ సంవత్సరంలో పట్టణ నడిబోడ్డున కొండూరి కాంప్లెక్స్ ఆవరణలో 1108 హోమగుండాలతో మహాచండీయగం నిర్వహించినప్పుడు అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య ఈ పట్టణానికి వచ్చి చండీయాగంలో పాల్గొని ఈ పట్టణానికి ఉన్న రవాణా రోడ్డు మార్గాలు, రైలు మార్గాలు ఉండడంతో జమ్మికుంట పట్టణానికి భవిష్యత్తు ఉందని ఆనాడే అన్న విషయాన్ని నేటికి కరపత్రుద్దులు గుప్పి చేస్తుంటారు. అలాంటిది మొట్టమొదటి సారిగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించిన తర్వాత జమ్మికుంట మొదటిసారిగా నగర పంచాయితీ చైర్మన్ ఎస్సి జనరల్ కాగా, నగరపంచాయితీ నుండి మున్సిపాలిటీగా రూపాంతరం చెంది 2019 మున్సిపల్ చట్టం ప్రకారంగా మున్సిపాలిటీగా గ్రేడ్ పొంది చైర్మన్‌గిరి జనరల్ కేటగిరి అయింది. ఏనాడు ఇక్కడి పట్టణ పీఠంపై మహిళ మణులు అధికారం పగ్గాలు చేపట్టిన చరిత్ర కనిపించకపోగా, అదృష్టవశాత్తు గత ఎన్నికలలో బిసి మహిళను మున్సిపల్ వైస్ వైస్‌చైర్మన్‌గా ఎన్నిక చేయడం జరిగింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టిన తర్వాత రెండు సంవత్సరాలు గడిచిన అనంతరం రిజర్వేషన్ల హెచ్చుతగ్గుల విషయంలో కొంత కాలయాపన జరిగిన గత ప్రభుత్వంలో 10 సంవత్సరాలు రిజర్వేషన్లు వర్తిస్తాయన్న నిబంధనలకు లోబడి నిన్నగాక మొన్న జరిగిన గ్రామపంచాయితీ ఎన్నికలలో రోటేషన్ విధానాన్ని అమలు చేసారు. దీనితో రేపు రాష్ట్రంలో జరగనున్న 121 మున్సిపాలిటీలలో రోటేషన్ విధానాన్ని రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆయా జిల్లాల ఇచ్చిన నివేదికలకు అనుగుణంగా రోటేషన్ విధానంలో కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గంలోని పెసరబండగా పిలువబడే జమ్మికుంట మున్సిపాలిటీలో స్వాతంత్ర్య చరిత్రలో తొలిసారిగా జమ్మికుంట మున్సిపాలిటీ పీఠంపై పగ్గాలు చేపట్టి సమర్థవంతంగా పరిపాలించే ఆ మహిళామని ఎవరనే అంశంపై పట్టణంలో సర్వత్ర చర్చలు జరుగుతున్నాయి. బిసి మహిళకైన అధికారం పగ్గాలు చేపట్టవచ్చు, లేదా తెలంగాణ రాష్ట్రంలోని 121 మున్సిపాలిటీలలో ఎస్సి జనాభా మహిళ లెక్కల ప్రకారంగా 24వ స్థానంలో ఉన్న జమ్మికుంట మున్సిపాలిటీని ఎస్సి మహిళకైన అధికార పగ్గాలు చేపట్టే అవకాశాలు ఈ రెండు సామాజిక వర్గాల మహిళలకే ఉన్నాయన్నది.. ప్రభాతవార్తకు విశ్వసనీయంగా సమాచారం తెలియవచ్చింది. ఏదిఏమైనప్పటికి 2026 సంవత్సరం జమ్మికుంట మున్సిపాలిటీ చరిత్రలో మహిళాసాధికారతే లక్ష్యంగా ఎన్నికలు జరుగనున్నాయి. తండ్రిపాలనకంటే.. తల్లిపాలన చరిత్రలో సుభిక్షంగా.. సుఖ శాంతులతో పట్టణం రాష్ట్రానికి అభివృద్ధి చిహ్నంగా పెసరుబండ రూపురేఖలు మారనున్నాయని పట్టణంలోని మేదావివర్గాలు.. విద్యావంతులు, ఉద్యోగులు, కార్మిక వర్గాలు, వ్యాపార వాణిజ్యవర్గాలు, ప్రజాసంఘాలు హర్షం వ్యక్తం చేసున్నాయి. ఇది ఇలా ఉండగా, ఏళ్ల తరబడి సంఘంలో రాజకీయంగా పావులు కదిపి పొలిటికల్ ఉనికిని ఎప్పటికప్పుడు కాపాడుకుంటూ సమకాలిన రాజకీయాలకు అనుగుణంగా అడుగులు వేస్తూ చైర్మన్‌గిరిపై కోటి ఆశలు పెట్టుకున్న ఎంతో మంది నేతలు.. మహిళ మణుల చేతికి అధికారపగ్గాలు బదిలి అయిపోతున్నాయంటే కొంత మేరకు వారి గుండెల్లో బరువు అంతంతమాత్రంగా పెరుగుతూ పోతుంది. నాటి పెసరబండ నేటి జమ్మికుంటగా మారడంతో మహిళ పాలనలో మరింత రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని మనమంత ఆశిద్దాం..







## పోతిరెడ్డిపేటలో ముగ్గుల పోటీలు

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:
గ్రామ సర్పంచ్ మంతెన సుమలత ఆధ్వర్యంలో బుధవారం హుజూరాబాద్ మండలం పోతిరెడ్డి పేట గ్రామంలో ముగ్గుల పోటీలు నిర్వహించి బుధవారం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందున్నారని అన్నారు.



గ్రామంలో అందరి సహకారంతో అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటి గౌరవ అధ్యక్షుడు సిహెచ్ జనార్దన్ మాట్లాడుతూ... అందరిని కలుపుకొని గ్రామాభివృద్ధికి ముందుకు సాగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొల్లవేణి అజయ్, కార్యదర్శి గణేష్, వార్డు సభ్యులు ఎడ్ల కుమార్, ఎలకపల్లి సాలయ్య, ఎడ్ల ప్రియాంక, దేవునూరి లక్ష్మి, గుజుల శ్రీకాంత్, చింతరాజు, కంకణాల కుమారస్వామి, జూపాక కళ్యాణి, చేన్నోజు స్వరూప, సిఏలు తాటికొండ శ్రీలత, వెన్నెంపల్లి సంధ్య, డింగరి భాస్కరాచార్యులు, మామిడి రమేష్, చొల్లేటి హరి కిషన్, జూపాక, కృష్ణమూర్తి, కొండబోయిన సారయ్య, తంగళ్ళపల్లి సమ్మయ్య, కొంపెల్లి పాపిరెడ్డి, అయిలీ సంతోష్, కంకణాల సమ్మయ్య, రాములు, ముగ్గుల పోటీల విజేతలు కంకణాల అక్షయ, తాటికొండ శ్రావణి, కంకణాల సుమలత తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీలకు నిధుల విడుదల పట్ల.. కాంగ్రెస్ నేత ప్రణవ్ హర్షం..

### ముఖ్యమంత్రి రేవంత్‌కు ప్రజల పక్షాన కృతజ్ఞతలు,...

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి సబ్బండ వర్గాల సంక్షేమం గ్రామస్థాయి నుండే ప్రారంభం కావాలని గ్రామపంచాయితీల సమగ్ర అభివృద్దే ధ్యేయంగా రెండు సంవత్సరాలుగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పంచాయితీలకు బుధవారం సంక్రాంతి పండుగ కానుకగా 277 కోట్ల నిధులను పంచాయితీల అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం పట్ల హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ హర్షం వ్యక్తం చేసారు. గత రెండు సంవత్సరాలుగా పంచాయితీలలో పాలకవర్గాలు లేక నిదులు రాకపోవడంతో అభివృద్ధి నిలిచిపోయిందన్నారు. ఇప్పుడు ఈ సంవత్సరంతో కలిపి మూడు సంవత్సరాల నిధులు పంచాయితీలలో మార్చి నాటికి పంచాయితీ ఖాతాలలో జమ అవుతాయని ప్రణవ్ అన్నారు. కొత్తగా ఎన్నికైన సర్పంచులకు రాష్ట్ర వ్యాప్తంగా పంచాయితీలలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించడానికి తక్షణంగా విడుదల చేసిన ఈ నిధులు ఎంతగానో ఉపయోగపడుతాయని ప్రణవ్ అన్నారు. అంతేకాకుండా ఎన్నికలకు ముందు చేప్పినట్టుగా ఎన్నికల తర్వాత వెనువెంటనే పంచాయితీలకు నిధులు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేటాయించడం గ్రామాల శ్రేయస్సు కోరుకుని నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ ప్రజాప్రభుత్వంలో ఇప్పటికే ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు కొనసాగిస్తూ గ్రామాలు, పట్టణాల అభివృద్ధిలో రాజీపడకుండా నిధులు కేటాయిస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుందని ఒడితల ప్రణవ్ అన్నారు. ఇటీవలనే సన్నవడ్లు పండించి ప్రభుత్వానికి అమ్మిన రైతులకు వారి ఖాతాలలో క్వింటాల్‌కు 500 రూపాయల బోనస్ చెల్లించడం జరిగిందన్నారు. మాట ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇక మడమ తిప్పదని, రాష్ట్ర సమగ్ర అభివృద్దే ధ్యేయంగా ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని ఒడితల ప్రణవ్ తెల్పిచెప్పారు. ఈ సందర్భంగా హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజలందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.



# హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు పండ్లు, బ్రెడ్ల పంపిణీ

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:
భోగి పండుగ సందర్భంగా బుధవారం హుజూరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు, రోగులకు ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులు



వన్నాల శివాజీ ఆధ్వర్యంలో బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి. శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ రమేష్, బిసి జేఏసి అధ్యక్షులు సంధ్యల వెంకన్న, ఉప సర్పంచ్ బండి నరేష్, తాళ్లపల్లి శ్రీనివాస్, వడ్లకొండ కిరణ్, గండికోట సంపత్, శేఖర్, ఎండి. బాబర్ తదితరులు పాల్గొన్నారు. పండగ పూట గర్భిణీ స్త్రీలకు, ఇతర రోగులకు, పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేయడంతో వారు పండగ పూట తమ కుటుంబ సభ్యులే వచ్చి ఇచ్చారని భావిస్తూ సంతోషం వ్యక్తం చేశారు

# కరాటే పోటీలో విజేతలకు ఘన సన్మానం

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:
ఇటీవల వివిధ కరాటే పోటీలలో అత్యంత ప్రతిభ చూపి బహుమతులు సాధించిన కరాటే విద్యార్థులను ఘనంగా సన్మానించినట్లు గ్లోబల్ షోటోకాన్ కరాటే అకాడమీ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు మాస్టర్ ఎస్కే జలీల్ తెలిపారు. కరాటే పోటీలలో 12 గోల్డ్ మెడల్స్, రెండు సిల్వర్ మెడల్స్, జాతీయ స్థాయి కరాటే ఛాంపియన్ షిప్ విద్యార్థులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, వేల్పుల రత్నం, భీమోజు సదానందం, చందుపట్ల జనార్దన్, పొడిశెట్టి వెంకట్ రాజం, మహమ్మద్ ఖాలీద్ హుస్సేన్, సొల్లు సారయ్య, మండల యాదగిరి, ఉప్పు శ్రీనివాస్ పటేల్, కొలిపాక సమ్మయ్య, గోస్కుల మధు, నాగమణి, లక్ష్మణమూర్తి, ఎండి. సలీం, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

గోదావరిఖని ,ప్రభాతవార్త:



ఖైరతాబాద్ నియోజకవర్గంలో బుధవారం ఘనంగా నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో భాగంగా జరిగిన ముత్యాల ముగ్గుల పోటీల్లో రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్



పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ తో కలిసి ఆయన సందడి చేశారు.సంక్రాంతి పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, ఇటువంటి వేడుకలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ముగ్గుల పోటీలతో వేడుకలను మరింత ఉత్సాహభరితంగా నిర్వహించారు.

# ఆశ్రమ పిల్లలకు పతంగులు, పండుగ ఫలహారాలు పంపిణీ

## రామగుండం తబితా ఆశ్రమంలో సంక్రాంతి సందడి

గోదావరిఖని, ప్రభాతవార్త:

నిరాశ్రయులైన చిన్నారుల ముఖాల్లో సంక్రాంతి పండుగ ఆనందాన్ని నింపేందుకు 'ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ' అధ్యక్షులు మద్దెల దినేష్ ముందుకొచ్చారు. రామగుండం తబితా ఆశ్రమంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆశ్రమంలో నివసిస్తున్న పిల్లలకు పతంగులు, సంక్రాంతి ప్రత్యేక ఫలహారాలైన సకినాలు, అర్సెలు, కారంపూసలను అందజేశారు. ఈ సందర్భంగా పిల్లలందరికీ ఆయన హృదయపూర్వకంగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.పిల్లలందరూ విద్యలో రాణించి ఉన్నత స్థాయికి చేరుకొని సమాజానికి, దేశానికి సేవలు అందించే స్థాయికి ఎదగాలని మద్దెల దినేష్ ఆకాంక్షించారు. చిన్నారుల భవిష్యత్తే దేశ భవిష్యత్తు అని పేర్కొన్న ఆయన.. ఆశ్రమంలో ఉన్న పిల్లలను తమ పిల్లలుగా భావించి సేవలందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.ఇదే కార్యక్రమంలో గత రెండు దశాబ్దాలుగా తబితా ఆశ్రమంలో నిరాశ్రయులైన పిల్లలకు తల్లిదండ్రుల లేని లోటును తీర్చుతూ అంకితభావంతో సేవలందిస్తున్న ఆశ్రమ నిర్వాహకులు వీరేంద్ర నాయక్ను శాలువాతో ఘనంగా సత్కరించారు.



ఆయన చేస్తున్న సేవలు అభినందనీయమని, సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని మద్దెల దినేష్ ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ ప్రజాసంఘాల నాయకులు ఎం.ఎ. గౌస్, వై. లెనిన్, తొడుపునూరి రమేశ్ కుమార్లు కూడా ఆశ్రమంలోని పిల్లలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పండుగ వేళ చిన్నారులతో కలిసి ఆనందంగా గడిపిన ఈ కార్యక్రమం ఆశ్రమంలో పండుగ వాతావరణాన్ని సృష్టించింది.పిల్లల చిరునవ్వులు, పండుగ సందడితో తబితా ఆశ్రమం సంక్రాంతి పండుగ శోభను సంతరించుకుంది

# కోల్ ఇండియా పోటీలకు సింగరేణి కళాకారులకు వీడ్కోలు

గోదావరిఖని, ప్రభాత వార్త:



కోల్ ఇండియా స్థాయి సాంస్కృతిక పోటీల్లో పాల్గొనడానికి ఎంపికైన ఆర్జీ-1, ఆర్జీ-2 సింగరేణి కళాకారులకు బుధవారం గోదావరిఖని సీఈఆర్ క్లబ్‌లో ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఇటీవల మందమర్రిలో జరిగిన కంపెనీ స్థాయి పోటీల్లో ప్రథమ బహుమతులు సాధించి కోల్ ఇండియా పోటీలకు ఎంపికైన కళాకారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సెంట్రల్ సెక్రటరీ కవ్వంపల్లి స్వామి, ఏరియా సూపర్‌వైజర్ హనుమాన్ దాస్ రమేష్, సీనియర్ కళాకారుడు కాసిపాక రాజమోళి పాల్గొని కళాకారులను అభినందించారు. ఈ నెల 15 నుంచి డబ్ల్యూసీఎల్ నాగపూర్‌లో జరిగే పోటీల్లో సింగరేణి కళాకారులు పాల్గొననున్నారు.

# రామాలయంలో కనువిందు చేసిన గోదాదేవి కళ్యాణం

రామగిరి, ప్రభాతవార్త:



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో శ్రీ కోదండ రామాలయంలో బుధవారం ఘనంగా గోదాదేవి కళ్యాణ వేడుకలు కనువిందు చేశాయి. భోగి సందర్భంగా దేవాలయంలో అర్చకులు సౌమిత్రి కృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. సహపంక్తి భోజనాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమపీవీ రావు, ఉప సర్పంచ్ భాద్రపు ప్రవళిక ప్రశాంత్‌తోపాటు భారీగా భక్తులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా ఎన్ టీవీ రిపోర్ట్‌లను అరెస్ట్ చేయడం తగదు

## -తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపకులు ఆరెల్లి మల్లేష్



పెద్దపల్లి, ప్రభాతవార్త:

నిబంధనలకు విరుద్ధంగా ఎన్ టీవీ రిపోర్ట్‌లను అరెస్ట్ చేయడం తగదని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపకులు ఆరెల్లి మల్లేష్ పేర్కొన్నారు. సిట్ పోలీసులు ఎన్ టీవీ ఇన్ పుట్ ఎడిటర్ దొంతు రమేష్, రిపోర్టర్లు పరిపూర్ణ చారి, రమేష్‌లను అరెస్టు చేయడాన్ని ఖండిరచారు. తప్పుడు వార్తలు రాసినా, ప్రసారం చేసినా చట్టపరంగా చర్యలు తీసుకునే అవకాశం ప్రభుత్వానికి ఉంటుందని, కానీ ఇలా నిబంధనలకు విరుద్ధంగా అరెస్ట్ చేయడం సరికాదన్నారు. జర్నలిస్టులు దేశ ద్రోహులు కాదని, పోలీసులు ఈ విధంగా ప్రవర్తించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# అర్చకుల సమస్యల పరిష్కారానికి వినతి

గోదావరిఖని ,ప్రభాతవార్త:



తెలంగాణ దేవాలయ అర్చకులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ దీప- దూప-నైవేద్య అర్చక సంఘం ప్రతినిధులు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు వినతి పత్రం అందజేశారు. అర్చకులపై థర్డ్ పార్టీ ఎంక్వయిరీలను తక్షణమే నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు నిట్టూరి సతీష్ శర్మ, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఏటూరి శ్రావణాచార్యులు పాల్గొన్నారు. మంత్రి అర్చకుల సమస్యలపై చర్చించి సానుకూల నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# పెద్దపల్లి వార్త



# ఐపీఎఫ్ నూతన అధ్యక్షుడికి ఘన సన్మానం

గోదావరిఖని ,ప్రభాతవార్త:



ఐపీఎఫ్ నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన మహిపాల్‌రెడ్డికి న్యూ బీడీఎస్ యువత బుధవారం ఘనంగా సన్మానం నిర్వహించింది. ఈ సందర్భంగా యువత ప్రతినిధులు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో గౌరవించారు.కార్యక్రమంలో పలువురు యువ నాయకులు మాట్లాడుతూ, సేవకుల సమస్యల పరిష్కారానికి మహిపాల్‌రెడ్డి చేస్తున్న కృషి ప్రశంసనీయం అని అన్నారు. ఐపీఎఫ్‌ను మరింత బలోపేతం చేసే దిశగా ఆయన నాయకత్వం కీలకంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.భవిష్యత్తులో మహిపాల్‌రెడ్డి మరిన్ని బాధ్యతలు, ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో న్యూ బీడీఎస్ యువత ప్రసన్నకుమార్ ,ప్రవీణ్, రోజా నాయకులు, ఐపీఎఫ్ సభ్యులు పాల్గొన్నారు

# భద్రతతో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలి

## -సింగరేణి డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ కొప్పుల వెంకటేశ్వర్లు

రామగిరి, ప్రభాతవార్త:



నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను భద్రతతో సాధించాలని డైరెక్టర్(ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం సింగరేణి డైరెక్టర్ ఆర్జీ 3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల్లో పర్యటించారు. డైరెక్టర్‌కు జీఎం కార్యాలయం వద్ద ఆర్జీ 3 జీఎం ఎస్.మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జీఎం కొలిపాక నాగేశ్వరరావులు స్వాగతం పలికారు. అనంతరం డైరెక్టర్ సమీక్ష ఆర్జీ 3 జీఎం, అధికారులతో సమావేశం నిర్వహించి బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదక, రవాణా, ఆర్జీ కోల్ మైన్ అంశాలపై చర్చించారు. తదనంతరం అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జీఎం, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి 3వ ప్యానల్ సాల్వేజింగ్ పనుల పురోగతి, 4వ ప్యానెల్ తయారీ పనులపై చర్చించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ నిర్దేశించిన, బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి సాధించాలని, అందుకు కావలసిన చర్యలను, ప్రణాళికను రూపొందించుకోవాలని, యంత్రాలు ఎక్కువ సమయం ఉపయోగించుకోవాలని, పని విధానాన్ని మెరుగుపరుచుకోవాలని, ఈ ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఇంకా రెండు నెలల సమయం మాత్రమే ఉందని, సింగరేణి సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేందుకు తగిన చర్యలు, ప్రణాళికలను రూపొందించుకోవాలన్నారు. అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ సాల్వేజింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి భద్రతతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. అనంతరం ఆర్జీ 3 నూతన జీఎంను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటూజీఎం ఎం.రామ్మోహన్, విభాగధిపతులు రాజా రెడ్డి, బిటి.మురళీ కృష్ణ, బివి.సత్య నారాయణ, ఐలయ్య, షబ్బీరుద్దీన్ తదితరులున్నారు.

## మంగళపల్లిలో ముగ్గుల పోటీలు

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి మండలంలోని మంగళపెల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో ముగ్గుల పోటీ లను నిర్వహించారు పోటీలో భాగంగా ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు సర్పంచ్ పెద్దెల్లి శారద సురేష్,, ఉప సర్పంచ్ ఏవన్ రెడ్డి,, వార్డు సభ్యులు కాంగ్రెస్ యువ నాయకుడు ఒరిగాల శేఖర్,మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.. వార్డు సభ్యులు, గ్రామ నాయకులు ఏనుగు స్వామి రెడ్డి గాండ్ల లక్ష్మణ్, పలువురు, పాల్గొన్నారు..

## కోదండ రామును కలిసిన జవ్వాజి అజయ్

రామడుగు ప్రభాతవార్త,



తెలంగాణ జన సమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాములు మాల మహానాడు ఉమ్మడి జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్ కలిశారు అందరూ సమాజా చైతన్యలై ప్రజాభివృద్ధికి కృషి చేయాలని కోదండరాం సూచించారు విద్యారంగాన్ని ప్రోత్సహించాలని ప్రతి ఒక్కరిని విద్యా రంగంలో రాణించేలా చేస్తే అందరి బాధ్యత నెరవేరుతుందని అన్నారు

## భక్తుడు పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ను అందించిన పోలీసులు

మల్యాల/ ప్రభాతవార్త



కొండగట్టు ఆలయానికి శ్రీ ఆంజనేయ స్వామివారి దర్శనానికి వరంగల్ జిల్లా మొగిలిపల్లి మండలం ఇప్పి పేట గ్రామానికి చెందిన సర్వ సురేష్ అనే భక్తుడు బుధవారం కొండగట్టులో తన సెల్ ఫోన్ పోగొట్టుకోగా, అవుట్ పోస్ట్ పోలీసులకు సంప్రదించారు, దీంతో పోలీసులు ఆలయంలో పలుచోట్ల గాలించగా హోంగార్డ్ వెంకటేష్ సెల్ ఫోన్ ను మెట్ల ప్రాంతంలో స్వాధీనం చేసుకున్నారు , దీంతో భక్తుడు సురేష్ ను విచారించి, అన్ని ఆధారాలు సేకరించిన అనంతరం అట్టి సెల్ ఫోన్ ను అందజేసినట్లు ఏఎస్ఐ రమణారెడ్డి తెలిపారు,

## ఆర్థిక సహాయం అందజేసిన సామాజికవేత్త తుడి లచ్చన్న

గంగాధర,ప్రభాత వార్త:

గంగాధర మండలంలోని నారాయణపూర్ గ్రామానికి చెందిన చెన్నూరి ప్రశాంత్ ప్రమాదవశాస్తూ జరిగిన యాక్సిడెంట్ లో మరణించగా చొప్పదండి నియోజకవర్గం సామాజికవేత్త తుడి లచ్చన్న వారి కుటుంబానికి వెళ్లి వారి బాగోగులు తెలుసుకొని తల్లి చెన్నూరి సావిత్రమ్మకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు టిఎల్ యువసేన సభ్యులు మరియు నాయకులు పాల్గొన్నారు



## వైభవంగా మకరవిలక్కు వేడుకలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి, జ్ఞాన సరస్వతి మాత దేవాలయంలో మకర విలక్కు వేడుకలను ఘనంగా నిర్వహించారు. దేవాలయ ప్రధానార్చకులు పాలెపు రాము శర్మ వైదిక నిర్వహణలో పడిపూజ వైభవంగా నిర్వహించారు. ముందుగా గణపతి, సుబ్రమణ్య స్వామి, అయ్యప్ప స్వామి ఉత్సవమూర్తులకు ఫల, పంచామృతాభిషేకలు చేపట్టారు. అనంతరం శ్రీ అయ్యప్ప పది వెలిగించారు. అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, గురుస్వామి చిద్రాల నారాయణ, జంబర్తి రమేష్, తోట రాజు, చలిగంటి వినోద్, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉంజల్ సేవ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



పట్టణంలోని అతి పురాతనమైన ఆలయం శ్రీ వెంకటేశ్వర ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు రాత్రి ఉంజల్, ఏకాంత సేవా కార్యక్రమాలు ఆలయ అర్చకులు బీర్నంది నరసింహ చారి, శ్రీనివాసాచారి, నేరెళ్ల శ్రీనివాస్, నేరెళ్ల శాస్త్రి వైదిక నిర్వహణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామి, అమ్మవారి ఉత్సవ మూర్తులకు పంచామృతాభిషేకాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర దేవస్థానం చైర్మన్ ఎతిరాజం నర్సయ్య, ధర్మకర్తలు నేతి శ్రీనివాస్, కటుకం దివాకర్, కోట గంగాధర్, గోడికె రాములు, చిలువేరి విజయకుమార్, చిట్యాల పద్మ, ఆలయ ఈవో ఎం. విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ పేడిపల్లి నర్సయ్య, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ రఘు

కోరుట్ల, ప్రభాతవార్త :



వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా గౌరవ అధ్యక్షులుగా మెట్ పల్లి నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ చిట్నేని రఘు నియామకం అయినట్లు జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఉరుమండ్ల మహేష్ బుధవారం తెలిపారు. వెయిట్ లిఫ్టింగ్ క్రీడ అభివృద్ధికి, క్రీడాకారుల సంక్షేమానికి, అదేవిధంగా జిల్లాలో యువ క్రీడాకారులను మరింత ప్రోత్సహించడానికి డాక్టర్ రఘు కృషి చేస్తారని పేర్కొంటూ ఈ నియామకం జరిపినట్లు తెలిపారు. జిల్లాలో వెయిట్ లిఫ్టింగ్ క్రీడను మరింత ప్రోత్సహించడానికి డాక్టర్ రఘు చిట్నేని సలహాలను, సూచనలను పాటిస్తామని పేర్కొన్నారు. డాక్టర్ రఘు నియామకం పట్ల అసోసియేషన్ సభ్యులు, వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు. కాగా నూతనంగా జగిత్యాల జిల్లా గౌరవ అధ్యక్షులుగా నియమితులైన డాక్టర్ రఘు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తన నియామకం పట్ల సహకరించిన అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అసోసియేషన్ అభివృద్ధి, సభ్యుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

భీమారం, ప్రభాతవార్త:



భీమారం మండలంలోని ఒడ్యాడ్ గ్రామానికి చెందిన సురకంటి గంగారెడ్డి అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలిసిన వెంటనే భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి నరేష్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబానికి ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు బొమ్మెన ప్రశాంత్, కానుగంటి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి సయ్యద్‌తో పాటు లింగంపెల్లి గంగారాజం, సురకంటి రాజిరెడ్డి, దువ్వస గంగాధర్, పుట్ట రాజేందర్, ఆవ సాగర్, బక్కురి నరేష్, ఆవ శంకర్, బుదుత లక్ష్మన్, భురం అరుణ్ కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త




## చొప్పదండి మున్సిపల్ బరిలో జనసేన పార్టీ జనసేన పార్టీ

### జిల్లా నాయకులు శివారెడ్డి చల్ల

చొప్పదండి ప్రభాతవార్త,



జనసేన పార్టీ చొప్పదండి మున్సిపాలిటీ ఎన్నికల బారిలో నిలుస్తుందని జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా నాయకులు శివారెడ్డి చల్ల తెలిపారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల బరిలో నిలుస్తామని పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చిన నేపథ్యంలో జనసేన పార్టీ నాయకు లను ఎన్నికల బరిలో నిలుపుతున్నామని తెలిపారు చొప్పదండి పట్టణంలోని 14 వార్డులలో జనసేన అభ్యర్థులను బరిలో దింపుతామని పేర్కొన్నారు ప్రజాదారణ కలిగి సామాజిక సేవ ఉన్నవారికి పార్టీ టికెట్లను అధిష్టానం ఆదేశాల మేరకు అందజేస్తామని పేర్కొన్నారు జనసేన పార్టీ రానున్న రోజుల్లో తెలంగాణ లో మరింత బలపడుతుందని పేర్కొన్నారు దీనికి సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను రాష్ట్ర శాఖ సిద్ధం చేస్తుందని రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు తమ పార్టీ కార్యకర్తలు కృషి చేస్తామని పేర్కొన్నారు పవనిజం సామాజిక సేవ కలిగినదని అన్నారు

## అయ్యప్ప ఆలయంలోమంత్రి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక పూజలు

చొప్పదండి ప్రభాతవార్త,



పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష్మణ్ కుమార్ బుధవారం మకర విలుక్కు పురస్కరించుకొని ఆలయంలో అయ్యప్ప స్వామికి పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ పొన్నం రాజేష్ గౌడ్, ఆలయ ప్రధాన అర్చకులు, పాలోజు చరణాచార్యులు మంత్రి కి స్వాగతం పలికారు. పూజల అనంతరం మంత్రి హోదాలో తొలిసారి ఆలయానికి వచ్చిన లక్ష్మణ్ కుమార్ కు ఆలయ చైర్మన్ పొన్నం రాజేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉపాధ్యక్షులు మరిమడ్ల రాజు, సీనియర్ గురుస్వామి దండె రవీందర్, వెల్మ విజయేందర్ రెడ్డి చెట్టిపల్లి వెంకటేష్, ఎడవెల్లి రాజిరెడ్డి, ఎలిగేటి జనార్ధన్, రొడ్డవేని రాజు, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు లో వైభవంగా గోదాదేవి కల్యాణోత్సవం

మల్యాల /ప్రభాతవార్త



తెలంగాణలోనే ప్రసిద్ధిగాంచిన మల్యాల మండలం, కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో బుధవారం శ్రీ గోదాదేవి రంగనాయకుల కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు, ఈ సందర్భంగా స్థానిక కొండగట్టు ఆలయ అర్చకులు, వేద పండితుల ఆధ్వర్యంలో శ్రీ గోదాదేవి రంగనాయకుల ఉత్సవమూర్తులను ప్రత్యేక వేదికపై అలంకరించి, వేద మంత్రాల తో కళ్యాణాన్ని భక్తుల సమక్షంలో జరిపారు, అంతకుముందు సాంప్రదాయ రీతిలో గోదాదేవి రంగనాయకుల ఉత్సవమూర్తులను కళ్యాణ వేదికకు ఎదుర్కోలు కార్యక్రమాన్ని మంగళ వాయిద్యాలతో ఘనంగా నిర్వహించారు, కార్యక్రమంలో ఏ ఈ ఓ హరిహరనాథ్, సూపరిండెంట్ సునీల్ తో పాటు ఆలయ అర్చకులు రామకృష్ణ, చిరంజీవి అర్చకులు, భక్తులు పాల్గొన్నారు




# జయవరంలో సంక్రాంతి సంబరం..

**-ముగ్గుల పోటీలతో వెల్లివిరిసిన పండుగ శోభ**

**-విజేతలకు బహుమతులను ప్రధానం చేసిన సర్పంచ్ ఎండ్రాల ప్రసాద్**

వేములవాడ రూరల్, ప్రభాత వార్త:

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని వేములవాడ గ్రామీణ మండలం జయవరం గ్రామంలో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. గ్రామ సర్పంచ్ ఎండ్రాల ప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ముగ్గుల పోటీలు గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ వేడుకల్లో గ్రామానికి చెందిన మహిళలు, యువతులు చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. భోగి సందర్భంగా తెల్లవారుజాము నుండే మహిళలు పోటీపడి రంగురంగుల ముగ్గులు, గొబ్బెమ్మలతో గ్రామంలోని వీధులను అందంగా తీర్చిదిద్దారు. గ్రామీణ నేపథ్యం, హరిదాసులు, బసవన్నల ఆకృతులతో కూడిన ముగ్గులు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ ఎండ్రాల ప్రసాద్ మాట్లాడుతూ.. పల్లెల్లో పండుగ వాతావరణాన్ని పెంపొందించడానికి, మహిళల్లోని సృజనాత్మకతను ప్రోత్సహించడానికి ఈ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. సంక్రాంతి



అంటేనే సంప్రదాయాలకు ప్రతీక అని, యువత ఇటువంటి వేడుకల ద్వారా పండగ మూలాలను గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ముగ్గుల పోటీలో ప్రతిభ కనబరిచిన విజేతలను ఎంపిక చేసి, సర్పంచ్ చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ

**-ఆలయ చైర్మన్ సామ మోహన్ రెడ్డి**

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగిలో శ్రీ లక్ష్మీ     ృనరసింహస్వామి ఆలయ కమిటీ, ఆలయ చైర్మన్ సామ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో నిర్వహించిన ముగ్గుల పోటీలకు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనిసంప్రదాయ ముగ్గులు వేసి బహుమతులు గెలుచుకున్నారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ గండి నారాయణ, మార్కెట్ చైర్మన్ చెలుకల తిరుపతి, ఎస్సై మోతిరామ్ హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం మహిళలు ఉత్సాహంగా పాల్గొని ముగ్గులు వేయడం సంతోషంగా ఉందని అన్నారు. చిన్నారులకు మన సంస్కృతి సాంప్రదాయాలను పండుగల విశిష్టతను నేర్పించాలని అన్నారు. ముగ్గుల పోటీలతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొందని అన్నారు. మొదటి సారి నిర్వహించిన ముగ్గుల పోటీలు విజయవంతం చేసిన గ్రామ మహిళలకు ప్రజాప్రతినిధులకు దాతలకు ధన్యవాదాలు తెలిపారు. ఆలయ కమిటి ఆధ్వర్యంలో ప్రతి సంక్రాంతి కి ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుందని కమిటీ సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రముఖులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సనుగుల గ్రామంలో ముగ్గుల పోటీలు

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలం సనుగుల గ్రామంలో బుధవారం గ్రామ సర్పంచ్ బొడిగె లావణ్య అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీల ను నిర్వహించారు, ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలకు బహుమతులను అందజేశారు, అలాగే ప్రతిభా కనబరిచిన మహిళలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు, ఈ సందర్భంగా సర్పంచ్ లావణ్య మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా గ్రామంలో మహిళల్లో ఉత్తేజం నింపేందుకు ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శనిగరపు స్వామి వార్డు సభ్యులు రామిని సాయి క్రిష్ణ, స్వామి, మధు, బుర్ల రెడ్డి నాయకులు జవ్వాజి నాగరాజు, రాదారపు రాజు, పల్లి సతీష్, రజాక్, చిరంజీవి, సుదర్శన్, మల్లారెడ్డి ,మొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# అనంతపల్లిలో ముగ్గుల పోటీలు

చందుర్తి ప్రభాతవార్త:



సంక్రాంతి పర్వదినాన్ని పురస్క రించుకొని చందుర్తి మండలం అనం తపల్లి గ్రామంలో బుధవారం గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో బుధ వారం ముగ్గుల పోటీల ను నిర్వ హించారు గ్రామంలో మహిళలు, యువతులు పెద్ద ఎత్తున ముగ్గుల పోటీలో పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ చిలుక బాబు ఆధ్వర్యంలో ఈ పోటీ లను నిర్వహించారు, ముగ్గుల పోటిలో గెలిచిన విజేతలకు సర్పంచ్ బాబు బహుమతులను ప్రధానం చేశారు, ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సలేంద్ర సుజాత అనిల్ వార్డు సభ్యులు ఐతం అంజయ్య, కంబాల లక్ష్మి, మొగ్గయ్య, ఐతం లహరి, శ్రీనివాస్ నాయకులు ఐతం అంజయ్య, శంకరయ్య, సలేంద్ర నర్సయ్య, బుర్ర సత్తయ్య, లక్ష్మి రాజం, సాగర్, కవ్వంపల్లి మల్లేశం, జువ్వాడి మధుసూదన్ రావు, బుర్ర శేఖర్, సలేంద్ర మల్లయ్య, బుర్ర శ్రీనివాస్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలి

చందుర్తి ఎస్సై రమేష్

**చందుర్తి ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలని చందుర్తి ఎస్సై జిల్లెల రమేష్ అన్నారు, చందుర్తి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం రోడ్డు ప్రమాదాలపై యువకులకు చందుర్తిలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల రహిత రాష్ట్రంగా చేయాలన్న సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర పోలీసు డిజిపి, రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు, మండలంలోని అన్ని గ్రామాలలో ప్రతి ఒక్కరికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ఇందులో గ్రామ సర్పంచ్ లను భాగస్వాములు చేస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయడం జరుగుతుందన్నారు, ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలని రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజా ప్రతినిధులతోపాటు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, యువకులు పాల్గొన్నారు.



# పాలకవర్గ పనితీరు అభినందనీయం

చందుర్తి ప్రభాతవార్త



చందుర్తి మండలం కొత్తపేట గ్రామపంచాయతీ పాలకవర్గం పనితీరు అభినందనీయమని రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్ అన్నారు. సంక్రాంతి సందర్భంగా కొత్తపేట గ్రామంలో సర్పంచ్ ఊరడి నరేష్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారుఈ సందర్భంగా సంక్రాంతి ఉత్సవాలకు హాజరైన శ్రీనివాస్ మాట్లాడుతూ మారుమూల గ్రామం కొత్తపేట చిన్న గ్రామం అయినప్పటికీ సంక్రాంతి సందర్భంగా ప్రతి ఇంటి ఆడపడుచులు ముగ్గుల పోటీలో పాల్గొని అందమైన ముగ్గులు వేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పిట్టల రాజు, మాజీ సర్పంచ్ పిట్టల లాస్య ప్రసాద్, వార్డు సభ్యులు ఊరడి అనిత, దానవేణి రాణి, ఊరడి పూజ పెద్దసంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# రుద్రంగిలో ఘనంగా ముగ్గుల పోటీలు

రుద్రంగి ప్రభాత వార్త:



సంక్రాంతి సంబురాల సందర్భంగా రుద్రంగి మండలంలో బీజేపీ జిల్లా కార్యదర్శి నంద్యాడపు వెంకటేష్ ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. స్థానిక ఇందిరాచౌక్ లో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలకు విశేష స్పందన లభించింది మహిళలు పెద్ద ఎత్తున ముగ్గుల



పోటీలో పాల్గొని సంప్రదాయ ముగ్గులు వేసి బహుమతులు గెలుచుకున్నారు. బహుమతుల దాత ఇప్ప మహేష్ నగదు బహుమతి అందజేశారు. మొదటి బహుమతి 5000లు రెండవ బహుమతా 3000లు మూడవ బహుమతి 2000లు పాల్గొన్నా ప్రతి ఒక్కరికి చిన్నపాటి బహుమతులు అందజేశారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సై మోతిరామ్ పాల్గొని విజేతలకు బాహుమతులు, లడ్డు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నంద్యాడపు వెంకటేష్ మాట్లాడుతూ..సంక్రాంతి అంటేనే సంప్రదాయ ముగ్గులు గుర్తుకు వస్తాయని అందుకే మహిళలను చైతన్య పరుస్తూ చిన్నారులకు మన సంస్కృతి సంప్రదాయాలను పండుగలను కాపాడాలని మహిళల్లో ఉన్న నైపుణ్యం బయటకు తీసుకురావాలని ఆలోచన తో ఇట్టి కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇప్ప మహేష్ మాట్లాడుతూ.. మహిళలను చైతన్య పరచడానికి అలాగే పండుగ వాతావరణం నెలకొల్పాలనే ఉద్దేశంతో నగదు బహుమతి అందించడం జరిగిందని అలాగే క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వారికి కుడ నగదు బహుమతి అందజేయడం జరిగిందని అన్నారు. గ్రామంలోని యువతను ప్రోత్సహిస్తు ముందుకు సాగుతానానిఅన్నారు. ఈ కార్యక్రమంలో, వార్డు మెంబర్ ఉప్పులూటీ గణేష్, పడల గణేష్, బోయిని రాజు, మీసాల రవీందర్, పెద్ది శ్రవణ్, శీలం కుంటయ్య, బొబ్బిలి నితీష్, బొబ్బిలి టీంకు, లక్కకుల సాయి, తదితరులుపాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక శోభతో పులకించిన జూలపల్లి

-కన్నుల పండువగా గోదాదేవి, రంగనాథుల పరిణయ వేడుక
-వేదమంత్రాల నడుమ అంగరంగ వైభవ శోభ
-వెల్లువలా తరలివచ్చిన భక్తులు
-భక్తిశ్రద్ధలతో పట్టువస్త్రాలు సమర్పించిన ఉపసర్పంచ్ దంపతులు
-లోక కళ్యాణార్థం ప్రతి ఏటా నిర్వహణ

జూలపల్లి, ప్రభాతవార్త:





జూలపల్లి మండల కేంద్రంలో ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లింది. బుధవారం స్థానిక శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయంలో గోదా రంగనాథ స్వామి కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల మధ్య జరిగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ప్రధాన అర్చకుల వేదమంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ ఉత్సవ మూర్తులకు కల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి, అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి, కల్యాణ ఘట్టాన్ని భక్తులు కన్నుల పండువగా తిలకించారు. ఈ కల్యాణ మహోత్సవంలో భాగంగా గ్రామ ఉపసర్పంచ్ కొప్పుల మహేష్ తార దంపతులతో పాటు, దేవసాని శంకరయ్య దంపతులు స్వామి వారికి పుస్తె, మట్టెలు, పట్టు వస్త్రాలు, తలంబ్రాలను భక్తిపూర్వకంగా సమర్పించారు. అనంతరం అన్న దాన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాతకుల అనూష, అబ్బాపూర్ సర్పంచ్ దండే వెంకటేశ్వర్లు, ఆలయ కమిటీ అధ్యక్షులు కొంజర్ల వెంకటయ్య పాల్గొన్నారు. వీరితో పాటు కమిటీ సభ్యులు గంగిపల్లి రవి, అమరగాని ప్రదీప్, ఆవుల మల్లేశం, మారం వెంకటరమణ, పాతకుల అనిల్, కోడూరి మహేష్, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ జరిగింది.

# మంథని వార్త

## మచ్చుపేటలో వీధి దీపాల ఏర్పాటు

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలంలోని మచ్చుపేట గ్రామంలో సర్పంచ్ చిలివేరి జ్యోతి లక్ష్మణ్ బుధవారం వీధి దీపాలను ఏర్పాటు చేయిం చారు. ఈ సందర్భంగా సర్పంచ్ చిలివేరి జ్యోతి లక్ష్మణ్ మాట్లా డుతూ రాత్రి వేళల్లో గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వీధి దీపాలను ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. వీధి దీపాలు ఏర్పాటు చేయించినం దుకు ఈ సందర్భంగా సర్పంచ్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దొంతుల రాకేష్, వార్డు మెంబర్లు కలవేన దేవరాజ్, బంధారపు సాగర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొడ్డు రవి, మహేష్, రాకేష్, కుమార్ తదితరులున్నారు.

## బిట్టుపల్లిలో ముగ్గుల పోటీలు

మంథని రూరల్ ప్రభాతవార్త:



సంక్రాతి పండుగను పురస్కరించుకొని భోగి పండుగా రోజున బుధవారం బిట్టుపల్లి సర్పంచ్ పోగుల లావణ్య మహేందర్ ఆధ్వర్యంలో గ్రామంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. సర్పంచ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముగ్గుల పోటీలకు అనూహ్య స్పందన లభించింది సంక్రాంతి పండుగ సందర్భంగా విద్యార్థులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పోటాపోటీన వేసిన ముగ్గులు పలువురిని ఆకట్టుకున్నాయి సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా ముగ్గులు వేశారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలకు బిట్టుపల్లి గ్రామ వార్డ్ మెంబర్లు చిలివేరి కోమలత మల్లయ్య, దేవ రమాదేవి సమ్మయ్య, పోగుల లక్ష్మణ్, గువ్వల రమేష్ లు నగదు ప్రోత్సాహం అందించారు. జనవరి 26న (గణతంత్ర దినోత్సవం) రోజున ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు మొదటి బహుమతిని సర్పంచ్ పోగుల లావణ్య మహేందర్ రెండో బహుమతిని ఉప సర్పంచ్ గువ్వల రాజమల్లు అందజేయనున్నారు.

## వైభవంగా గోదాదేవి కళ్యాణం

మంథని ప్రభాతవార్త;



ధనుర్మాస ప్రత్యేక భజన కార్యక్రమం అనంతరం బుధవారం పట్టణంలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయం వైభవంగా గోదాదేవి కళ్యాణం నిర్వహించారు. వేద పండితులు ఆధ్వర్యంలో నిర్వహించిన కళ్యాణ వేడుకలు పట్టణంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కళ్యాణ్ అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## శ్రీ చెన్న పర్వతాల మల్లన్న స్వామి దేవాలయంలో బోనాల వేడుకలు

మంథని ప్రభాతవార్త;



పట్టణంలోని భగత్‌నగర్‌లోని శ్రీ చెన్న పర్వతాల మల్లన్న స్వామి దేవాలయంలో భక్తులు బుధవారం బోనాల వేడుకలు నిర్వహించారు. ఒగ్గు పూజారులు పసుపు బండారి, డోలు వాయిద్యాల మధ్య శ్రీ మల్లన్న స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించగా వార్డులోని మహిళలంతా స్వామి వారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. మల్లన్న స్వామి బోనాల సందర్భంగా శివసత్తుల పూనకాలతో ఆలయ ప్రాంగణమంతా సందడిగా మారింది. ఈ సందర్భంగా పట్టణంలోని ఆయా వార్డులకు చెందిన భక్తులు స్వామి వారిని దర్శించుకొని పూజలు నిర్వహించుకోవడంతో సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో భగత్‌నగర్ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఎక్లాస్‌పూర్‌లో సంక్రాంతి ముగ్గుల పోటీలు

మంథని రూరల్ ప్రభాతవార్త;

మకర సంక్రాతి పండగ పురస్కరించుకొని మంథని మండలం ఎక్లాస్ పూర్ లో యూత్ కాంగ్రెస్ డివిజన్ , ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో మంగళవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. వీటిలో మొదటి బహుమతి అందుకున్న వివారికి మేకల కుమార్, బూడిద రమేష్, జంగిడి కిరణ్, ఆర్ల విఖిల్ రెండవ, మూడోవ బహుమతి పేరావేన రాజు అందజేశారు. ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్క ఆడపడుచులకు జెట్టి చందు తన వంతుగా టిఫిన్ బాక్స్ లు అందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎక్లాస్ పూర్ సర్పంచ్ బొడ్డు రజిత శ్రీనివాస్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు పేరావేన లింగయ్య తో పాటు పలువురు పాల్గొన్నారు. ముగ్గుల పోటీలలో మొదటి బహుమతి చెన్నూరి సునీత కు సర్పంచ్ బొడ్డు రజిత శ్రీనువాస్ రూ. 5016అందజేశారు రెండోవ బహుమతి జెట్టి స్వాతి కి పేరావేన లింగయ్య రూ. 3016 మూడవ బహుమతి ఉపసర్పంచ్ వార్డ్ మెంబెర్లు అబ్బిడి భారతి రూ. 1016 అందజేశారు.

## గ్రామపంచాయతీ ఆవరణంలో ముగ్గుల పోటీలు

గోవిందరావుపేట ప్రభాత వార్త:

మంగళవారం నాడు సంక్రాంతి పండుగ సందర్భంగా, పసర గ్రామపంచాయతీ ఆవరణంలో గ్రామ సర్పంచ్ భూక్య సుమలత, ఉప సర్పంచ్ సప్పిడి సంజన ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, పసర హై స్కూల్ టీచర్ కొమరపాలం జ్యోతి, తాడ్వాయి స్కూల్ టీచర్ బానోత్ సునీత, పసర ఇరువై ఐదు సంవత్సరాలుగా అనుభవం ఉన్న సీనియర్ అంగన్వాడి టీచర్ కొంజేటి పద్మ జడ్జిలుగా నిర్వహించడం జరిగింది. ముగ్గుల పోటీలలో గ్రామ మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొని, తమ కళా ప్రతిభను ప్రదర్శించారు.

## గంగపుత్ర క్యాలెండర్ ఆవిష్కరణ

మంథని రూరల్ ప్రభాతవార్త;



మంథని మండలం దుబ్బపల్లి గ్రామంలో గంగపుత్రుల కులదైవం శ్రీ గంగాదేవి అమ్మవారి శ్రీ గంగాదేవి నిత్య ధిపారాధన కమిటీ 2026 నూతన సంవత్సర క్యాలెండరు ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. బుధవారందుబ్బపల్లి గంగపుత్ర కుల పెద్దలు శ్రీ గంగాదేవి నిత్య దీపారాధన కమిటీ ప్రధాన సభ్యులు తోకల రమేష్ ఆధ్వర్యంలో పల్లికొండ రాజేందర్‌ధర్మాజీ చంద్రయ్య మేడి నరసయ్య పల్లికొండ శంకరయ్య కాళ్ల లింగయ్యల చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు ధర్మాజీ లస్వమ్మ, తోకల పద్మ కునారపు పోసమ్మ పల్లికొండ సాగరిక ధర్మజీ మాధవి తోకల పోసమ్మ ధర్మాజీ పద్మ బోరే ఉమా తోకల స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా గోదాదేవి కల్యాణ మహోత్సవం

రామగిరి, ప్రభాతవార్త:

రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని శ్రీ శ్రీ సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో గోదాదేవి కల్యాణ మహోత్సవం బుధవారం కన్నుల పండుగగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమార్ స్వామి పట్టు వస్త్రాలు స్వామివారికి సమర్పించారు. వేద పండితుల మంత్రోత్సవాల మధ్య జరిగిన ఈ కళ్యాణ మహోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అలాగే ఆర్జీ 3 జిఎం సుంకర మధుసూదన్, మంథని సిఐ రాజు గౌడ్, రామగిరి ఎస్ఐ టి.శ్రీనివాస్ ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొనగా వారికి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం వారిని స్థానిక సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా నృత్య ప్రదర్శన కనబరిచిన పిల్లలకు ఆలయ చైర్మన్ రేండ్ల కుమారస్వామి చిరు బహుమతులు అందజేశారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమం చేపట్టారు.



## సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి

### -ఏఎంసీ చైర్మన్ భీమ సంతోష్

గొల్లపల్లి, ప్రభాతవార్త:



మన తెలుగు వారి సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ అని ఏఎంసీ చైర్మన్ భీమ సంతోష్ అన్నారు. సంక్రాంతి పండగను పురస్కరించుకొని మండలంలోని మల్లన్నపేట గ్రామంలో ఉప సర్పంచ్ ముత్యాల స్వామి ఆధ్వర్యంలో బుధవారం ముగ్గుల పోటీలు నిర్వహించగా ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్, ఏఎంసీ చైర్మన్ భీమా సంతోష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీల్లో గెలుపొందిన గుండా శ్వేతా కు మొదటి బహుమతిగా గ్యాస్ స్టవ్, దాసరి కార్తీక కు రెండో బహుమతిగా ప్రెషర్ కుక్కర్, మూడో బహుమతి తోట మాధవి కి ఐరన్ బాక్స్, నాలుగో బహుమతి నమిలికొండ అవిఘ్న వాటర్ హీటర్ లను ముఖ్య అతిథుల చేతుల మీదుగా విజేతలకు బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని మాజీ సర్పంచ్ లు చిర్ర గంగాధర్, రెవెళ్ల సత్యనారాయణ,పురంశెట్టి వెంకటేశం, మాజీ ఉప సర్పంచ్ బేర కిషోర్,వార్డ్ సభ్యులు బాలయ్య, మహేష్ నాయకులు కొండ్ర గంగారెడ్డి, గంగన్న తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో టి.ఆర్పి పార్టీ కత్తెర గుర్తుతో పోటీ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలోని తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకులు ఎమ్మెల్సీ తీన్మార్ పిలుపుతో జిల్లా అధ్యక్షుడు సాయిని పాపన్న జిల్లా ప్రధాన కార్యదర్శి జోరిగే రజిత ఆధ్వర్యంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ బలోపేతానికి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఉప్పెనలా తీన్మార్ మల్లన్న కృషి చేస్తున్నారని అన్నారు. అగ్రవర్ణాల ఆధిపత్యంపై స్థానిక ఎన్నికల్లో ప్రజలు గట్టి గుణపాఠం చెప్పటానికి మూల కారణం తీన్మార్ మల్లన్ననే అని గుర్తు చేశారు. ఇప్పుడు జరుగబోయే మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ కత్తెర గుర్తుతో గట్టి పోటీనిస్తుందని తెలిపారు. త్వరలో జిల్లా వ్యాప్తంగా పార్టీ అభ్యర్థులను ప్రకటిస్తున్నామని ప్రజలకు సేవ చెయ్యటానికి ముందుకు వచ్చిన వారికి టిఆర్పి పార్టీ నుండి బిఫాం ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. జగిత్యాల మున్సిపల్ 50 వార్డులు, ధర్మపురి మున్సిపల్ 12 వార్డులు, కోరుట్ల మున్సిపల్ 33 వార్డులు, మెట్ పల్లి మున్సిపల్ 26 వార్డులు, రాయికల్ మున్సిపల్ 12 వార్డులకు అభ్యర్థులను బరిలో దింపి టిఆర్పి పార్టీ మల్లన్న సారథ్యంలో విజయ దుందుబి మోగిస్తుందని ఆశభావం వ్యక్తం చేశారు. ఆసక్తి గల అభ్యర్థులు జిల్లా అధ్యక్షులు సాయిని పాపన్న సెల్ 7569054003, జిల్లా ప్రధాన కార్యదర్శి జోరిగే రజిత సెల్ 7036013194 సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ అధ్యక్షులు గుడ్ల తిరుపతి, పట్టణ అధ్యక్షుడు కొలగాని శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి గుమ్ముల శ్రీనివాస్, పన్నీరు వేణుగోపాల్, తిరునాగరి నర్సయ్య, పలాగని మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపూర్ లో ఉత్సాహంగా ముగ్గుల పోటీలు

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త

సంక్రాంతి పండుగ నేపథ్యంలో మండల కేంద్రంలోని హై స్కూల్ ఆవరణలో సర్పంచ్ మామిడి శెట్టి సుగుణ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా విచ్చేసిన వెంకటాపూర్ ఎస్ఐ చల్ల రాజు మాట్లాడుతూ హిందూ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి ముగ్గులని అన్నారు .ఇంటి ముందు ముగ్గులు వేస్తే ఇల్లు అందంగా కనిపిస్తుందని పెద్దల నుంచి వస్తున్న సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడాలని కోరారు. ఈ పోటీలలో మహిళలు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు.

## రామాలయంలో గోదాదేవి రంగనాయక స్వామి కళ్యాణం

గొల్లపల్లి ,ప్రభాతవార్త :



మకర సంక్రాంతికి ముందు వచ్చే భోగి పండుగను పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి ఆలయంలో గోదాదేవి రంగనాయకస్వామిల కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. వధువు తరఫున గొల్లపల్లి సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి దంపతులు, వరుడు తరుపున చేన్నాడి ఉమామహేశ్వరరావు దంపతులు ఉండి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. భక్తులందరికీ తీర్థప్రసాదాలు అనంతరం దాతలచే అన్న ప్రసాదాన్ని అందజేశారు. నవదుర్గ సేవ సమితి ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో ఇటీవల గెలుపొందిన నూతన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు అమ్మవారి చిత్రపటాలను అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమాలలో ఆలయ ధర్మకర్త అనంతల భూమయ్య, అర్చకులు తిరునహరి సత్యనారాయణ,సర్పంచ్ నల్ల నీరజసతీష్ రెడ్డి,ఉప సర్పంచ్ గురిజల బుచ్చిరెడ్డి,వార్డు సభ్యులు,భక్తులు, గ్రామస్తులు, నవదుర్గ సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డుపై గుంతను పూడ్చిన పోలీసులు

గొల్లపల్లి, ప్రభాతవార్త ,జనవరి 14 :



కొద్దిరోజులుగా ప్రధాన రహదారి నడి రోడ్డుపై గుంత ఏర్పడి ప్రమాదాలు జరుగుతుండటంతో గమనించిన గొల్లపల్లి పోలీసులు రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా సిమెంట్, కంకర తో పూడ్చారు. ఈ సందర్భంగా వాహనదారులు పోలీసులను ప్రత్యేకంగా అభినందించారు .జగిత్యాల ధర్మారం ప్రధాన రహదారిపై శ్రీరాములపల్లిలోని హెచ్పి పెట్రోల్ పంప్ ముందర రోడ్డుపై పెద్ద గుంత ఏర్పడటంతో చాలా ప్రమాదాలు జరిగాయి. వాహనదారులు ఇబ్బంది పడుతుండటంతో ప్రమాదాల నివారణకు రోడ్డు భద్రత వారోత్సవాలలో అరైవ్ , ఆలైవ్ లో భాగంగా గొల్లపల్లి ఎస్సై ఎం కృష్ణసాగర్ రెడ్డి కంకర సిమెంట్ తో అట్టి గుంతను పూడ్చి వాహనదారులచే శభాష్ అనిపించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఎం సి వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, గడ్డం తిరుపతి, హెడ్ కానిస్టేబుల్ వెంకటేష్ గౌడ్, కానిస్టేబుల్ వేణు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వార్త దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి,ప్రభాతవార్త:



వార్త దినపత్రిక ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. సమాజంలోని సమస్యలను ప్రభుత్వం,అధికారుల దృష్టికి తీసుకురావడానికి వార్త దిన పత్రిక దశాబ్దాల నుండి కృషి చేస్తుందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో వార్త దినపత్రిక ధర్మపురి రిపోర్టర్ రేణికుంట రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్, వేముల రాజేష్, చిలుముల లక్ష్మణ్,అప్పం తిరుపతి,సీపతి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




## ఢిల్లీలో జరిగే గణతంత్ర వేడుకలకు గొల్లపల్లి ఒగ్గు కళాకారులు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



ఈనెల 26వ తేదీన ఢిల్లీలో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకల పరేడ్ లో జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని ఆత్మకూర్ గ్రామానికి చెందిన ఒగ్గు కళాకారులు ప్రదర్శన ఇవ్వనున్నారు. ఉస్తాద్ బిసి బిల్లా అవార్డు గ్రహీత ఒగ్గు రవి నేతృత్వంలో ఒగ్గు కళాకారులు ఢిల్లీ తరలి వెళ్లారు పరేడ్ గ్రౌండ్‌లో రిహార్సల్స్ నిర్వహిస్తున్నారు.గ్రామాలలో మల్లన్న పట్నాల వద్ద నిర్వ హించే ఒగ్గు కళాకారుల పూజలు పట్నాల తో పాటు నృత్య విన్యాసాలు వారు నిర్వహించిన పూజలు ప్రదర్శనలు ఆకట్టుకుంటాయి. తెలంగాణ ఒగ్గు కళాకారుల బృందంతో గణతంత్ర దినోత్సవ వేడుకల పరేడ్ లో ఆత్మ కూరు గ్రామానికి చెందిన ఒగ్గు కళాకారుల బృందానికి డిల్లీ గణతంత్ర దినోత్సవ వేడుకలో పరేడ్ లో ప్రదర్శన ఇచ్చే అవకాశం రావడం హర్షించదగ్గ విషయమని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ఢిల్లీ తరలి వెళ్ళిన వారిలో ఒగ్గు కళాకారులు ఈ దీకొండ రాయమల్లు,రాజశేఖర్ , రాము,రాజు, అరవింద్ లు ప్రదర్శనఇవ్వనున్నారు.

## బొంకూర్‌లో ముగ్గుల పోటీలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మకర సంక్రాంతి సందర్భంగా మండలంలోని బొంకూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ ముల్కల శిరీష శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహిళలు, యువతులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు,యువతులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని ముగ్గులను వేశారు. ముగ్గులను పరిశీలించిన న్యాయ నిర్ణేతలు ముగ్గురిని ఎంపిక చేశారు మొదటి బహుమతి ఐతం నర్మద 2016 రూపాయలు,ద్వితీయ బహుమతి గొల్లపల్లి పావని 1516 రూపాయలు ,తృతీయ బహుమతి శాలిని బ్రాహ్మణపెల్లి 1016 రూపాయలు గెలుపొందారు.వారికి దాతలు మాదాసు గంగారం,పెద్దపల్లి సుధాకర్, మర్రి తిరుపతి, కనపర్తి శ్రీనివాసరావు, మాదాసు వినయ్ లు బహుమతి ప్రధానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆవునూరి శ్రీధర్, వార్డు సభ్యులు,మహిళలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదలకు గ్రీన్ సిగ్నల్!

మంథని ప్రభాతవార్త;

కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదలకు మార్గం సుగమమైంది.జీపీలకు రావాల్సిన రూ. 2,500 కోట్ల పెండింగ్ నిధుల్లో ఈ నెలాఖరులోపు కనీసం రూ. వెయ్యి కోట్లు రానున్నట్లు రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం నుంచి సమాచారం అందింది. మిగిలిన నిధులను వచ్చే నెలలో విడుదల చేసేందుకు కేంద్రం అంగీకరించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో పంచాయతీల నిధుల వినియోగానికి పీఆర్, ఆర్డీ కీలక ఆదేశాలు జారీ చేసింది. అన్ని జిల్లాలకు మెమో జారీ చేసి, నిధుల వినియోగంలో డిజిటల్ ప్రక్రియను తప్పనిసరి చేసింది.ప్రతి గ్రామ పంచాయతీకి ప్రత్యేక ఖాతా 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగం కోసం రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. దీని ప్రకారం ప్రతి జీపీ ప్రత్యేక బ్యాంకు ఖాతాను నిర్వహించాల్సి ఉంటుంది. ఆ ఖాతాను పీఎఫ్ఎంఎస్(పబ్లిక్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్) పోర్టల్‌లో నమోదు చేసి యూనిక్ ఏజెన్సీ కోడ్ పొందాలి.ఈ గ్రామ్‌స్వరాజ్ పోర్టల్‌లో కూడా బ్యాంకు అకౌంట్ వివరాలను నమోదు చేయాలి.

# మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం అంటున్న అధికార పార్టీ

- అభివృద్ధి సంక్షేమమే గెలిపిస్తుందన్న ధీమా
- కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అన్ని కుల సంఘాలను ఏకం చేసిన మంత్రి
- గెలుపు నల్లేరుపై నడక అని అంటున్న కాంగ్రెస్ నేతలు

మంథని ప్రభాతవార్త;

త్వరలో జరగనున్న మునిసిపల్ ఎన్నికల్లో మంథని లో కాంగ్రెస్ పార్టీ విజయం నల్లేరు పైన నడక అనే భావనతో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు. మంథని పట్టణంలో గత కొంత కాలం నుండి జరుగుతున్న అభివృద్ధి పనులు మున్సిపల్ ఎన్నికల్లో ఆ పార్టీకి పట్టం కట్టే విధంగా దోహద పడుతుందని భావిస్తున్నారు. మంథని మున్సిపల్ పరిధిలోని అన్ని కుల సంఘాలకు రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ఒక్కొక్క కుల సంఘానికి రూ. 20 నుండి రూ. 60 లక్షల వరకు కేటాయించారు. దీనిలో భాగంగా సంఘ భవనాల నిర్మాణాల కోసం మంత్రి శ్రీధర్ బాబు స్వయంగా శంకుస్థాపన కార్యక్రమాలు సైతం చేపట్టడంతో అన్ని కుల సంఘాలు ఏకతాటి పైకి వచ్చి అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను మున్సిపల్ ఎన్నికల్లో గెలిపించుకునే విధంగా ప్రణాళికను ఏర్పాటు చేసుకున్నారు. ఐటీ మంత్రి శ్రీధర్ బాబు తన రాజకీయ చతురతతో పట్టణంలోని అన్ని కుల సంఘాలను అన్ని మతాలను ఏకతాటిపై తీసుకువచ్చి వారికి కావలసిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ అవసరమైన నిధులను ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించడంతో పాటు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి అనుమతుల పత్రాలను అందించారు. అదేవిధంగా గత కొన్ని సంవత్సరాల నుండి గంగాపురి నుండి మంథని కి బొక్కల వాగు పైన వంతెన నిర్మాణం కోసం ఎదురు చూస్తున్న ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరికను రాష్ట్ర మంత్రి కిషన్ శ్రీధర్ బాబు తీర్చే విధంగా రూ.9 కోట్లు కేటాయించి శంకుస్థాపన సైతం చేశారు. దీనితో గంగాపురి , కూచరాజుపల్లి , బోయిన్ పేట తదితర ప్రాంతాల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారింది అధికార కాంగ్రెస్ పార్టీ ద్వారానే ఈ ప్రాంతం అభివృద్ధి




చెందుతుందని భావించి త్వరలో జరగ నున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టే విధంగా ఈ ప్రాంత కాంగ్రెస్ నాయకులు అభివృద్ధిని, సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తూ ఎన్నికలకు వెళ్ళటానికి సిద్ధంగా ఉన్నారు. ఇదిలా ఉండగా సోమవారం ఉదయం నుండి రాత్రి వరకు మంథని పట్టణంలోని అన్ని వార్డుల్లో పర్యటిస్తూ ఆయా వార్డుల సమస్యలు అక్కడికక్కడే పరిష్కారం చేస్తూ కుల సంఘాలకు కమ్యూనిటీ భవనాలకు, శంకుస్థాపన చేస్తూ ప్రజల్లో కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. మంత్రి శ్రీధర్ బాబు ఇచ్చిన స్ఫూర్తితో రానున్న మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు ఉత్సాహంగా పనిచేస్తూ మున్సిపల్ పీఠం పైన కాంగ్రెస్ అభ్యర్థిని కూర్చో బెట్టే విధంగా ప్రజలు సహకారం అందిస్తారని కాంగ్రెస్ నాయకులు ఇందుకోసం తగిన విధంగా కృషి చేస్తున్నారు. మున్సిపల్ పరిధిలో 13 వార్డులు ఉండగా సోమవారం మంత్రి శ్రీధర్ బాబు 13 వార్డులు పర్యటించి అక్కడి ప్రజలతో మమేకం కావడంతో పాటు అన్ని కుల సంఘాల నాయకులతో, మహిళలతో కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారం చూపడంతో మంత్రి చూపిన అప్యాయత, అభిమానానికి పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ కి కృతజ్ఞతతో ఉన్నారు. అధికార పార్టీ చేపట్టిన అభివృద్ధి పనులు రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# జగిత్యాల నర్సింగ్ హాస్టల్‌లో కలకలం

- సంక్రాంతి పండుగకు విద్యార్థులను పంపించని వైనం
- పభుత్వ నర్సింగ్ హాస్టల్‌లో ఫోన్లు లాక్కొని విద్యార్థినుల నిర్బంధం....?

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ నర్సింగ్ కాలేజ్ హాస్టల్‌లో విద్యార్థినుల ఫోన్లు లాక్కొని సంక్రాంతి పండుగకు పంపించకుండా సంబంధిత ఉద్యోగి గదుల్లో నిర్బంధించిన సంఘటన బుధవారం తీవ్ర కలకలం రేపింది. ఈ సంఘటన విద్యార్థినుల స్వేచ్ఛ, భద్రత, మానవ హక్కులపై తీవ్ర ప్రశ్నలు లేవనెత్తుతోంది. ప్రభుత్వ విద్యాసంస్థల్లో, అదీ బాలికల హాస్టళ్లలో ఇలాంటి చర్యలు చోటుచేసుకోవడం ఆందోళనకరమని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.పండుగ అనేది కుటుంబాలతో గడిపే సమయం… అలాంటి వేళ, సరైన ప్రకటన లేకుండా విద్యార్థినుల వ్యక్తిగత కమ్యూనికేషన్‌ను ఆపివేయడం, నిర్బంధం వంటి పరిస్థితులు సృష్టించడం నైతికంగా, పరిపాలనపరంగా సమర్థనీయం కాదనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, జగిత్యాల మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ డాక్టర్. బోగ శ్రావణి దృష్టికి వెళ్లగానే ఆమె వెంటనే స్పందించి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారితో ఫోన్‌లో మాట్లాడి, హిందూ విద్యార్థినులను తక్షణమే వారి సొంతింటికి పంపించాలని కోరారు. దీనిపై జిల్లా వైద్యాధికారి వెంటనే స్పందించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని భోగ శ్రావణితో అన్నట్లు ఆమె స్పష్టం చేశారు. విద్యార్థినులపై పాలకులుగా కాకుండా, సంరక్షకులుగా వ్యవహరించాల్సిన బాధ్యత హాస్టల్ నిర్వాహకులపై ఉంటుండగా ఇటువంటి ఘోరమైన చర్యలకు పాల్పడడాన్ని ప్రతి ఒక్కరు తీవ్రంగా ఖండిచారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా హాస్టల్ పరిపాలనపై పర్యవేక్షణ పెంచడం, ఫిర్యాదు వ్యవస్థలను బలోపేతం చేయడం అత్యవసరం ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు విద్యా వ్యవస్థపై ప్రజల నమ్మకం నిలబడాలంటే పండుగ వేళ విద్యార్థినుల కన్నీళ్లు కాకుండా, వారి ముఖాల్లో ఆనందమే కనిపించాలనీ,ప్రభుత్వం తీసుకునే చర్యలే రేపటి ప్రమాణాలకు అద్దం పట్టాలన్నా అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# వేములవాడ పట్టణ, రాజన్న ఆలయ అభివృద్ధే ధ్యేయం

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ పట్టణ, రాజన్న ఆలయ అభివృద్దే ధ్యేయమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడలోని మహాలింగేశ్వర గార్డెన్స్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే 150కోట్లతో అభివృద్ధి జరుగుతుందని, 47 కోట్లతో రోడ్ల వెడల్పు చేపడుతున్నట్లు తెలిపారు. పట్టణ సుందరీకరణలో భాగంగా 2.65కోట్లతో బైపాస రోడ్డులో కొత్తగా సెంట్రల్ లైటింగ్, పట్టణంలోని అన్ని కాలనీల్లో సిసి రోడ్లు, డ్రైనేజీల కోసం రూ.4కోట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. రూ.1.40కోట్లతో గుడి చెరువులో బోటింగ్‌కి ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. అంబేద్కర్ భవన నిర్మాణం, బిసి భవన్, గిరిజనుల కోసం ఎస్టీ భవనం, క్రిస్టియన్, ముస్లింల కోసం పెండింగ్‌లో ఉన్న షాది ఖానా భవనం కోసం నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. గంగమ్మ తల్లి దేవాలయంకు బ్రిడ్జీ నిర్మాణం లేకపోవం వలన గతంలో మాట ఇచ్చామని, ఇప్పుడు బ్రిడ్జీ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేశామని తెలిపారు. ఎన్నికలు రాగానే ప్రజలను తప్పుదోవ పట్టించే వారు ఉంటారని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రతిపక్షాల గంధరగోళ ప్రకటనలతో మోసపోవద్దన్నారు. వేములవాడ మున్సిపల్‌లో ఓ సారి బిఆర్ఎస్, మరోసారి బిజెపికి అవకాశం ఇస్తే ఏం అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. రెండేళ్లలో కాంగ్రెస్ చేపట్టిన అభివృద్ధి పనులు చూసి ఒక్కసారి కాంగ్రెస్ పార్టీకి మున్సిపల్‌లో అవకాశం ఇవ్వాలని కోరారు.

## ప్రజలను మభ్యపెట్టడం కోసమే

# కేటీఆర్ తప్పుడు ఆరోపణలు

**-రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

ధర్మపురి, ప్రభాతవార్త:




పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి, రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టడం కోసమే కేటీఆర్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విమర్శించారు. ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పాత్రికేయులతో మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కృష్ణా జలాల విషయంలో ప్రజలను కావాలని తప్పుదోవ పట్టిస్తున్న టిఆర్ఎస్ నాయకులు, గతంలో ఇదే అంశంపై చర్చకు వస్తే వారు అసెంబ్లీ నుండి పారిపోయారని ఆరోపించారు. కృష్ణ ,గోదావరి జలాల వినియోగం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు సాగుతుందని అన్నారు. బిఆర్ఎస్ హయంలో ప్రజల దోపిడీని చూశారని,ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో జవాబుదారితనాన్ని చూస్తున్నారని అన్నారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పారని విమర్శించారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో సైతం ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతారని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## ఆదమరిస్తే రెప్ప పాటులోనే రోడ్డు ప్రమాదాలు

**-పెద్దపల్లి డిసిపి రాంరెడ్డి**

**-పెద్దబొంకూర్‌లో అరైవ్... అలైవ్**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ఆదమరిస్తే కను రెప్ప పాటు సమయంలోనే రోడ్డు ప్రమాదాలు జరుగుతాయని పెద్దపల్లి డిసిపి రాంరెడ్డి అన్నారు. పెద్దపల్లి రూరల్ ఎస్ఐ మల్లేష్ ఆధ్వర్యంలో పెద్దబొంకూర్ గ్రామంలో అరైవ్... అ్కలెవ్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పెద్దపల్లి డిసిపి రాంరెడ్డి, ఎసిపి గజ్జి కృష్ణ హాజరై మాట్లాడారు. ప్రమాదాల బారీన పడి నష్టపోయిన కుటుంబాల ఆర్థిక, స్థితి, వారి బాధలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల రహిత సమాజం మనందరి బాధ్యతని అన్నారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం వల్ల దురదృష్ట వశాత్తు ఏ్కదెనా ప్రమాదం జరిగినప్పుడు ప్రాణాపాయం ఉంచి బయటపడవచ్చని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపటం వల్ల వాహనంపై నియంత్రణ కొల్పోయి ప్రమాదాలకు గురయ్యే అవకాశాలుంటాయని, ఎవరూ మద్యం సేవించి వాహనాలు నడపవద్దని అన్నారు. ట్రాఫిక్ నియమ, నిబంధనలను పాటిస్తూ ప్రతి ఒక్క వాహనదారుడు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. తల్లిదండ్రులు మైనర్లైన వారి పిల్లలకు వాహనం ఇస్తే చట్టపరంగా చర్యలుంటాయని హెచ్చరించారు. అనంతరం గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్, పెద్దపల్లి రూరల్ ఎస్ఐ మల్లేష్, గ్రామాల సర్పంచ్‌లు కాల్వల తిరుపతి, రిబ్కా సంతోష్, వార్డు సభ్యులు, గ్రామస్తులున్నారు.